ఒద్దిరాజు సోదరుల

నాటకం

# మగ సంసారం



ఒద్దిరాజు సోదరులు: తెలుగునాట తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వికాసంలో వీరి పాత్ర గణనీయమైనది. ఈ ఇద్దరూ సంఘసేవలోనూ, సాహిత్యసేవలోనూ వైతాళికుల వలె కృషి చేశారు. వరంగల్ జిల్లా కేసముద్రం మండలంలోని ఇనుగుర్తి గ్రామంలో జన్మించారు. ఒద్దిరాజు సోదరుల్లో పెద్దవారయిన సీతారామచంద్రరావు గారు 2 ఏప్రిల్ 1887లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు రంగనాయకమ్మ, వెంకటరామారావు. కాగా సీతారామచంద్రరావు గారి తమ్ముడు రాఘవ రంగారావు గారు 4 ఏప్రిల్ 1894న జన్మించారు. వీరిని నరసింహారావుగారు, రంగనాయకమ్మగారు దత్తత తీసుకొని పెంచినారు. ఈ ఇద్దరు సోదరులు చిన్నతనం నుంచి కలిసి తిరిగారు. కలిసి చదువుకున్నారు. ఆలోచనల్ని పంచుకున్నారు. ఇద్దరూ కలిసి అనేక ప్రయోగాలు చేశారు. కొత్తదనం కోసం వెతుకులాట వీరిద్దరి జీవితంలో కనిపించే ప్రధానాంశం. తెలియని విషయాల్ని నేర్చుకోవాలన్న తపన ఇద్దరిలోనూ ప్రస్ఫుటంగా కనిపించేది. జీవితాన్ని సృజనాత్మకంగా మలుచుకోడానికి ఎవరి పద్ధతిలో వారు కృషి చేశారు. భాషల్ని నేర్చుకోవడంలోనూ, సాహిత్యరచనలు అధ్యయనం చేయడంలోనూ, స్వయంగా రచనా వ్యాసంగం నిర్వహించడంలోనూ విలక్షణమైన రీతిన ముందుకు వెళ్ళారు. తమకు తాము అనేక దారులు వేసుకున్నారు. బిరుదరాజు రామరాజు గారు చెప్పినట్టు ఒద్దిరాజు వారి సౌదార్యము లోకమునకు అత్యంతాదర్శం కాదగినది. రచనా వ్యాసంగానికి సంబంధించి వస్తే ఒద్దిరాజు సోదరులు కలిసియు విడివిడిగాను అనేక నవలలు, నాటకాలు, పద్యకృతులు, మహాకావ్యములు, ఖండకావ్యములు, గేయాలు, శాస్త్రగ్రంథాలు, నవీన విజ్ఞాన గ్రంథాలు సంస్కృత ద్రావిడ అనువాదాలు అనేకం రచించారు. ఇప్పటికీ అముద్రితంగా వుండిపోయిన రచనలు అనేకం. ఆ రచనలు ఈతరం పాఠకుల కోసం వెలుగులోకి రావలసిన అవసరం ఉంది. దీనిని గుర్తించినందునే మొదటగా వారు రాసిన నాటకాలు, ఇతర రచనలు ఇప్పుడు పుస్తకరూపంలో వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగా ఒద్దిరాజు సోదరులు రాసిన తొమ్మిది నాటకాలు ఈతరం పాఠకుల ముందుకు వస్తున్నాయి.

ఒద్దిరాజు సోదరుల

# మగ సంసారం

నాటకం

పాలపిట్ట-బుక్స్
హైదరాబాద్

894.8272
17538

Oddiraju Sodarula

**MAGA SAMSARAM**

© Writer

Cover Design : Naseer Shaik

First Edition : April , 2012

For Copies : Palapitta Books
# 16-11-20/6/1/1
403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
Phone: 040-2767 8430
pa apittabooks@gma l com

Printed at : Charita Impressions
Azamabad, Hyderabad
Ph.040-2767 8411

Price : ₹ 50

17538



శ్రీ ఒద్దిరాజు సీతారామచంద్రరావు, శ్రీమతి నప్పిన్నమ్మ

# ఒక మాట

స్త్రీ పురుషుల మధ్య ప్రజాస్వామిక సంబంధాలు ఉండాలని ఆకాంక్షించారు ఒద్దిరాజు సోదరులు. భార్యాభర్తల మధ్య యజమాని, బానిస సంబంధాలు ఉండరాదని భావించారు. ఈ ఇద్దరి నడుమ స్నేహం పరిఢవిల్లాలని కోరుకున్నారు. భర్త అంటే భరించువాడనే భావనల్ని తిరస్కరించారు. భార్య అంటే మగవాడి అవసరాలు తీర్చే యంత్రంగా చూడటం సరికాదన్నారు. సంసారంలో ఉండాల్సిన అనురాగబంధం గురించి సునిశితంగా ఆలోచించారు. వారి ఆలోచనల పరిణతిని ప్రతిఫలించే నాటకమే 'మగసంసారం'. మగజాతి మీద ఆడజాతికిగానీ, ఆడజాతి మీద మగజాతికి గానీ ద్వేషభావం అక్కర్లేదని నొక్కిచెప్పారు ఈ నాటకంలో. పరస్పర అనురాగం, ఒకరిని మరొకరు అర్థం చేసుకోవడం సంసారంలో ప్రధానమని తలపోశారు. స్త్రీల స్వేచ్ఛ గురించి ఆంధ్ర ప్రాంతంలో చలం నవలలు రాస్తుండగా, అదే సమస్యని ఇతివృత్తంగా తీసుకొని ఒద్దిరాజు సోదరులు 'మగసంసారం' నాటకం రాశారు. అయితే ఇక్కడ స్వేచ్ఛ ఒకటే సమస్య కాదు. దైనందిన జీవితంలో సంసారానికి సంబంధించి మగవాళ్ళ ప్రమేయం ఏమేరకు ఉంటుందో చర్చించారు. మగవాళ్ళ స్వభావాన్ని విపులీకరించారు. సంఘసంస్కరణలో భాగంగా మగవాళ్ళ సంస్కారంలో మార్పులు రావాల్సిన అవసరాన్ని సూచించారు. ఈ నాటకం సంభాషణల్లో సూటిదనం వుంది. అభిప్రాయాల వ్యక్తీరణలో స్పష్టత కనిపిస్తుంది. సన్నివేశాల కల్పనలో సహజత్వం గమనించదగ్గ అంశం. ఈ కారణంగా ఈ నాటకానికి నేటికీ ప్రాసంగికత ఉంది. తెలంగాణ ప్రాంతంలో ఒక సాహిత్య ప్రక్రియగా నాటక రచనకు సంబంధించిన పునాదులు వేస్తూ ఒద్దిరాజు సోదరులు రాసిన ఈ నాటకం 'మగసంసారం' ప్రత్యేకంగా అధ్యయనం చేయాలి.

**- పాలపిట్ట బుక్స్**

# ఇందులో...


మగ సంసారం .................................... 9

మగ సంసారం - అనుబంధం ......................... 38

అంతర్నాటిక ........................................ 40

మగసంసారం - అనుబంధం ......................... 51

॥ శ్రీః ॥

# మగ సంసారం

## 1వ దృశ్యము

ప్రవేశం – మోహన్ ఇల్లు

ప్రవేశము – మోహన్, సుధాకర్, నరహరి, విఠల్ (ఇరువురు కుర్చీలపై, ఒకరు స్టూలుపై ఒకరు మేజాపై కూర్చొని యుందురు. ముగ్గురు ఆశ్చర్య ప్రకటన మొనరించుచు విచారించుచుందురు. మోహన్ ఏకాగ్రదృష్టితో ఆ ముగ్గురిని చూచుచుందును. అందరు మౌనముగా నుందురు. (తెఱ ఎత్తి రెండు నిమిషముల తరువాత తెఱ దింపవలయును).

## 2వ దృశ్యము

ప్రవేశం – మోహన్ ఇంటిలో వంటశాల

ప్రవేశము – ఇందిర

ఇందిర – (కత్తిపీటపై కూర్చుండి కైచిప్పతో సొరకాయ పొట్టుతో గోకుచుందును.)

పాట

నాపతియే - నా పతియే-

(పాట ముగించి) అబ్బ సొరకాయ ముదిరిపోయింది. ఉడుకుతుందో. (తెరలో) ఇందిరమ్మ గారండీ.

ఇందిర - (ద్వారము తీయకుండానే) ఎవరమ్మా!

(తెరలో) అంకామనండి అమ్మగారు! చాకలి అంకామను.

ఇందిర - ఏమటే అంకామా?

(తెరలో) కొంచెం పనుంది, వస్తారండి.

ఇందిర - (కొంచెమాగి) పనిమీద ఉన్నానే అంకామ. శాకానికి సొరకాయ పొట్టు గీకుతున్నాను. చెప్పరాదు వచ్చిన పనేమిటో.

(తెరలో) మడిబట్ట పిండితెచ్చానండి.

ఇందిర - (నవ్వి) అయితే బావి బండమీద పెట్టి వెళ్లకూడదు? ఇంత మాత్రానికి నేను రావాలే, పిచ్చిదాన!

(తెర దింపవలెను)

## 3వ దృశ్యము

ప్రవేశం - మోహన్ యిల్లు

(తెరనెత్తగా మొదటి దృశ్యములో చూపిన కోర్టు)

విఠల్ - (తలనూపుచు) సరేనా, సుధాకర్? ఆడజన్మం ఎత్తి గొంతు చింపుకోని అరిచారంటే- గయ్యాళితనం కాకుంటే మరేంటి!

సుధాకర్ - ఇంకా నీ బుర్రకెక్కలేదేం? ఆడజన్మ అంటేనే గయ్యాళితనం. అరిచారంటే అరవరూ?

విరల్ - అరిస్తే బరితెగి, అంతసభలో అరవాలేం- ఆడదై-

- (నవ్వి) యేం సభైనా ఆడ మళయాళమేగా-

విరల్ - ఆడమళయాళమైతేయేం, నలుగుర్లో మాట్లా (నాలుక తడిపి కొనుచున్నాడు)

సుధాకర్ - కాంతమ్మ ఉపన్యాసంలో అలాంటిదేదీ కనబడుతూ లేదు. తణుకూ బెణుకూ లేకుండా మగాడు వట్టి చవట పెద్దమ్మ- చావాటు పీనుగ అనే ఉద్దేశాన్ని వెల్లడించి తీరిందిగా?

నరహరి - చచ్చు పెద్దమ్మో - చవట పెద్దమ్మో - మగాడు వాడిమానాన వాడు బ్రతుకుతుండగా గుడ్లు పెట్టుకోని చూస్తూ వుండి కూడా ఆడది లేకుంటే మగాడికి బ్రతుకే లేదంటూంది కద. ఇదెక్కడి పాపం?

విరల్ - నోటికి తలుపా తాళమా?

మోహన్ - కఱ్ఱ తలుపే పెట్టిస్తావో - ఇనుప తలుపే పెట్టిస్తావో - పోనీ - మొదట నీ యిల్లు బందోబస్తు - (నవ్వును)

విరల్ - యేదో విషపుగాలి ప్రపంచం మీద విసరింది. అందరూ ఆ గాలినే పీల్చారు. బందోబస్తె జరగడం వస్తే వారు వీరూ అని ముందూ వెనకా అని వుంటుందా?

మోహన్ - మా యిందిర - (అర్థోక్తియందు)

విరల్ - చాలు నీ ప్రజ్ఞ. యిందిర కానీ - భారతీ - పార్వతికానీ అందరూ ఆ గాలి పీల్చిన వారే. అయినా ఆడవాళ్ల గౌరవ ప్రతిష్ఠల్లో మునిగి తేలే నీకు వాళ్లదుర్నయా లేవీ కనబడకపోవచ్చును. గాని - నిజం చెప్పు - కాంతమ్మ ఉపన్యాసం గమనించి విన్నావా?

మోహన్ - విన్నాను. కాని - (అర్థోక్తి యందు)

విరల్ - (విసుగుతో) ఊఁ - కాని - ?

మోహన్ - (సంశయించుచు), కాని దూషణయే మీ - ( అర్థోక్తియందు)

విరల్ - (సహేళనముగా) లేదంటావు. అంతేనా? నీకెలా వినవస్తావి - నీ

భావాలన్నీ ఆడవాళ్ల ఆటలకీ - పాటలకీ వెనకహంగని మాకు తెలియకుంటేగా?

(తెఅలో పాట)

ఆడజన్మయే - పావనజన్మం - ఆడజీవనం స్వతంత్ర జీవనం! ఒకరికి పెట్టగ - అనుభవింపగా - మగాడి కన్నూ మసకేగాదా॥ త్రోసిపుచ్చకండీ! బాబూ! ఆడవారికి స్వాతంత్ర్య ముందని స్మృతికి తెచ్చుకోండీ।

విరల్ - (ఆలకించి, అసూయతో) వెధవముండా పాట - ప్రతి బిచ్చగాని నోటికి సులభంగా దొరికాలి ఈ పాటలు. ఈ వాళ్లా - రేపు - యేడ్చినట్లే వుంది - ఆ భావం - ఆ కవిత్వమూన్ను.

మోహన్ - (చిరునవ్వుతో) వర్షాకాలం రాకనే పోవాలి, కాని, తీరావచ్చాక చినుకూ చిత్తడీకి యేవగించుకొంటే లాభమేమైనా వుంటుందా - విరల్!

విరల్ - ఆడవాళ్లని అరాధించుటకు నడుంకట్టుకోకుండా వున్నా నాలాంటి వారందరికీ ఆ చినుకూ సహింపదు - ఆ చిత్తడీ సహింపదు.

మోహన్ - (సరళముగా) సహింపకుంటే మరీ బాగాయే కాని మీరు యెత్తుగడ చేసే పల్లవికి ముక్తాయంపు మాత్రం - (అర్ధోక్తియందు)

విరల్ - (ఇంచుక కఠిన స్వరముతో) నీతో కలుస్తుందంటావా? అదెన్నటికీ కాదు.

మోహన్ - కాకుంటే - మధ్య - నాకు వచ్చే నష్టమేమీ లేదు - నా భావం మాత్రం - (అర్ధోక్తియందు)

విరల్ - మాకు తెలుసునంటిగా - అతికరోరమని. ఇంటికి ఆడదే అధికారి అని, మగవాడు ఆడదానికి జీతం బత్తెం లేని బానిస అని - ఆడది లేక సంసారమే లేదని - అట్లే - అట్లే - ఇలాంటివే కాదూ అన్నగారి భావాలు? భేష్,

మోహన్ - నాయనా! నా వెట్టి భావాలతో మీరెందుకులెండి - మహారాజుల్లాగ ఆడదాని వాసన తగలకుండా సంసారం నడుపుకుంటూ సుఖపడండి - కీర్తి సంపాదించుకోండి. గాని ఒక్కమాట మాత్రం రూఢిగా

చెప్పుతున్నాను. నాకు మాయిందిరా సహాయం – ఆలోచనా లేనిది క్షణం జరగదు. నా యిందిరే నా యింటికి గృహాధి దేవత అని నా నిశ్చయం – మీ సంఘం నుంచి నన్ను – (ఆర్ధోక్తియందు)

విరల్ – (సహేళనం) ఐతే – సరి – గాయత్రీ జపం మానేసి – యీనాటి నుంచి భార్యా జపం చెయ్యం – త్వరగా ముక్తి దొరుకుంతుంది – (తలపైకెత్తి కనులు మూసి విచారించుచుండును.)

(సగము పొట్టు గీకిన సొరకాయ ఒకచేత – కైచిప్ప ఒకచేత[redacted] ఇందిర ప్రవేశించును).

ఇందిర – (తలత్రిప్పుచు) విరల్ పార్టీ ! భార్యా సంబంధం చేదు వేసి[redacted] అన్నగారికి యింకా యింకా రుచి పుట్టించుచుండవచ్చు. తమ్ముడివి నీవు హితోపదేశం చేశావని యిప్పణ్నుంచి మావారు భార్యా జపమేచాస్తుంటారేం – యేం. పుట్టి మునిగి పోతుందా?

విరల్ – (కనులు విప్పి – ఇందిరను చూచి – చిరునవ్వుతో) వచ్చిన కోపం వదినెగారికి తరుగుచున్న సొరకాయను వంట యింట్లో పడవేసి రావాలనే జ్ఞాపకం గూడా పొగొట్టినట్లుందే! (రాని నవ్వు నవ్వును)

ఇందిర – మరిదిగారి భావాలు ప్రపంచాన్నే మరిపిస్తావి – సొరకాయ మాటేమిటి? (చేతిలోని సొరకాయను చూచుకొని సిగ్గు నభినయించి) గాని మమ్మల్ని తరిమి కోట్టాలనే సద్బుద్ధి మీకెందుకు కలగాలి అని అనుకుంటా –

విరల్ – మీరు పెట్టిన పిడుగేకా – మాగాడిని మట్టుపెట్టాలి అని ఆడది తలపెట్టినపుడు ఆడదాని అంటూసొంటూ మనకి వద్దని మగాడు అనుకుంటే అపరాధమై పోతుందా?

ఇందిర – స్వాతంత్ర్యం నిలుపుకోవాలి అనడం తప్ప మగజాతి మీద మాకెలాంటి ఈర్ష్యగాని లేదు ఉండగూడదు కూడాను.

విరల్ – మీకు ఎలా మగజాతితో పనిలేదో మాకు ఆడజాతితో పనిలేదు – అలా –

ఇందిర – (నవ్వి) సాగితే వద్దన్న వారెవరుగాని, ఆడది లేకుండా సంసారం గడుపుకొంటారా?

విఠల్ – నిరాక్షేపంగా.

ఇందిర – (చిరునవ్వుతో) అంటావు, కాని ఏమో ఊడ్చుకోవాలి, చల్లుకోవాలి.

విఠల్ – ఓ

ఇందిర – దంచుకోవాలి – వండుకోవాలి –

విఠల్ – బేషుగా

ఇందిర – మరోమగాడికి కాపురం చెయ్యాలి – పిల్లలకనాలి – పాలివ్వాలి (నవ్వుతు తొందరగా నిష్క్రమించును).

విఠల్ – (దిగ్భ్రాంతుడై చూచుచుండును.)

మోహన్ – చివరమాటకి బదులు చెప్పవేమిరా?

విఠల్ – (ఇంచుక విచారించి) వదినెగారు తుఱ్ఱున వెళ్లిపోయారుగా లోపలికి.

మోహన్ – చెప్పవల్సిందే చెప్పరాదు – నేవింటానేమి.

(భిక్షకుడు పాటబాడుచు ద్వారంలో ప్రవేశించును)

పాట

ఉన్నకాస్తలో సవరించడమూ – పిల్లల పెద్దల పోషించడమూ – దంపుడు వండుడు నెరవేర్చడమూ మగాని చేతికి దూరము కాదా – త్రోసిపుచ్చకండి – బాబూ – ఆడజాతికి స్వాతంత్ర్యముందని – విశ్వసించండి!

(పెద్ద గొంతుతో) అమ్మయ్యగారూ! అక్ష్యపాత్ర పెట్టించండి.

విఠల్ – (కోపంతో ద్వారం దిక్కుచూచి) పాట పాడుకుంటూ వచ్చావు – వెధవ ముండా పాట – రామయణంలో పిడకల వేట్లాట అన్నట్లు – పో – అమ్మయ్యగారు లేరు – అమ్మయ్యగారూ లేదు. నీకు ముష్టివేయడానికి.

భిక్ష - పాట

దేవుడిచ్చిన మానవత్వమును - చైతన్యంబున - బుద్ధిబలమున -

విరల్ - (కోపంతో) మళ్లీ పాడావంటే ఫెడేల్‌మంటుంది మూతి మీద - ఫో నోరు మూసుకోని.

ఇందిర - (దోసిట్లో భిక్షం పట్టుకొని ప్రవేశించును) (విరల్‌ను చూచి) ఎందుకంత కోపం? బిచ్చగాని మీద కొప్పడితే మళ్లీ కోప్పడతాడా? మనసులో తిట్టుకుంటే తిట్టుకుంటాడుగాని. (భిక్షము పెట్టుచుండగా తెఱదింపవలెను).

## 4వ దృశ్యము

ప్రదేశము - అన్నపూర్ణ యిల్లు.

ప్రవేశము - అన్నపూర్ణ - పద్మ - సుమతి - మరికొందరు స్త్రీలు యథా నిర్దిష్టముగా కూర్చొని యుందురు.

అన్నపూర్ణ - ఔనమ్మ! మగవారి ఆక్షేపణలు సకారణాలే అయితే ఒప్పుకుందామేమి?

పద్మ - మంచి మంచి చీరలు - రవికెలు - ఆడవారికే అట-

అన్న - ఔను -

పద్మ - పూలు - పుష్పాలు -

అన్న - ఔనూ

పద్మ - ఇంట్లో కాలు బైట పెట్టకుండా

అన్న - అన్నీ ఒప్పుకుందాం. గాని - అన్నిటికీ సమాధానం మనం చెప్పాలి.

సుమతి - ఇవన్నీ తాను కూడా సింగారించుకుంటే యెవరైనా వద్దన్నారా! సంపాదించి తెచ్చేది తానేగా.

పద్మ - ఐతే - సుమతీ ! నీ మగణ్ని చీర సింగారించుకోని; రైక తొడుక్కోని

గాజులు పెట్టుకోని, ఇంట్లో కూర్చో అంటావుటే ! (నవ్వును)

అన్న - పద్మా ! అంతదూరం పోవడం ఎందుకు? గాని – యీ చీరలూ – రవికలు – సరకూజప్పరా మనకు ఎందుక్కావల్సి వచ్చెనో కొంచెం విచారించండి.

పద్మ - ఆడది అలంకరించుకొని ఆకర్షణీయంగా తయారవడానికి.

అన్న - ఎవరికి ఆకర్షణీయం ? మగాడికేగా? ఆడది ఎంత శృంగారంగా తయారైతే మగాడికి అంత ఆనందం. కాబట్టి మనం చేసుకొనే శృంగారమైనా మగాడి కొరకేగాని, దానివల్ల మనకేమీ ఉపయోగం లేదు. చూడండి – పువ్వు చూడ్డానికి మహా సుకుమారంగా వుంటుంది. వాసన చూడ్డానికి మహా పరిమళంగా వుంటుంది. ఆ నాజూకు, ఆ ఘుమాయింపు అనుభవించే వాళ్లకే ఉపయోగపడుతావి కాని, వాటివల్ల పువ్వానికేమయినా ఉపయోగం ఉంటుందా? నిజం చెప్పండి.

పద్మ - స్వారశ్యం చక్కగా తీశావమ్మా అక్కయ్యా!

అన్న - నే తీసే స్వారస్యం ఏముంది? అసలు ఉన్నమాట అదేగా? ఒక్క సంగతి చక్కగా విచారించండి. ఇంటిపనుల వత్తిడి వల్లనో, పిల్లల సందప్టం వల్లనో యెవతె అయినా. పల్లెటూరి యిల్లాలు బద్ధకంవల్ల గాని, తెములు కోలేక గాని యే అలంకారమూ లేక గడ్డి బొద్దులా వుందనుకోండి. అప్పుడు దాని మగడు యేం చేస్తాడో తెలుసా?

సుమతి - యేం చేస్తాడేమిటి ? పరాయి చూపులు చూస్తాడు.

అన్న - ఎందుకు చూడాలె ?

పద్మ - బార్యాచందం అందంగా లేదని.

అన్న - తనకి కావలసిన అందాన్ని మరో దిక్కున వెతుక్కుంటాడన్న మాట అందుకే ఆడది యెంత సింగారించుకున్నా మగాడి కోసమే – మగాడి సంతోషం కోసమే – ఆ సింగారం వల్ల ఆడదానికి గడ్డి పోచంత ఉ పయోగం లేదు. విచారించండి.

సుమ - ముమ్మాటికి సత్యం.

అన్న - నిజం యిలా వున్నప్పుడు చీరెలకింద - సారెలకింద - నగలకిందా - నాణాలకిందా బొలెడు డబ్బు లవౌతుందని విసుక్కోవడమెందుకు? తన ఆనందం మనకు చేసుకున్న ఖర్చులకి మన రద్దిపాలు చేయడమెందులకు? ఆ బాధ్యత మన తలకి కట్టడమెందులకు?

పద్మ - ఆ ఆనందం మగాని కొక్కనికేనా అని ఒకవేళ అంటారేమో?

అన్న - ఒప్పుకుంటున్నాను. తుచ్ఛమైన - క్షణకాలం అనుభవింపదగిన ఆ ఆనందాన్నే ఆశింపకున్న యే స్త్రీకి గూడా పడకనుండి లేచింది మొదలు మళ్లీ పడకకు పోయేదాక బండిక్కట్టిన గుఱ్ఱంలాగగునక పరుగుతో ఆకలిదప్పులను, విసుగు వేసట్లను, చేత ఆగుట కాకుండుటగు లెక్కపెట్టక గృహకృత్యాల అన్నింటిని నెరవేర్చే పని మిగలకుండెడిది. పయిగా ఒక యింటికి యిల్లాలు కావల్సిన అవసరమే రాకుండెడిది. (సభలో చప్పట్లు)

సుమ - బాగు, బాగు - వినండి, వినండి.

పద్మ - గాని, మగాడు కష్టపడటం లేదా అనే ప్రశ్న బయటపడుతుందేమో?

అన్న - పడవలసిందే మగాడు కష్టపడుచున్నాడనుట మనం ఒప్పుకోవలసిందే. నిజానికేమి? మగాడి శ్రమ దుర్భరం. వింటున్నారా? దుర్భరం. సంసారాన్ని నడపడానికేమి - యిల్లాలి మెప్పు పొందడానికేమి, కావలసిన డబ్బు గడించాలని - ఎండ, వాన, ఆకలి, దప్పిలెక్కసేయక నానాగడ్డి గరుస్తాడు, ఎందరెందరి కాళ్లో పట్టుకుంటాడు. గడియకో వేషం మారుస్తాడు. కల్ల నిజం చేస్తాడు, నిజం కల్ల చేస్తాడు. ఇంటి నాలుగ్గోడల బైట జరిగేది కనుక మగాని కష్టం యిల్లాలికి తెలియదు. నిజంగాని విచారిస్తే మగాడు పడే శ్రమదమాదుల్లో యింటి కప్పు నీడలో యిల్లాలు పడే శ్రమ నూరోవంతుకాదన్నా తప్పుకాదు.

సుమతి - (సంశయించుచు) అయితే - అక్కామనకిప్పుడు యీ సమ్మోతో సనేమి? మగాని ఆజ్ఞ ప్రాజ్ఞల్లో మెదుల్తూ వుండక.

అన్న - స్వాతంత్ర్యం కోసం.

సుమ - అంటే ?

అన్న - అలా అడుగు. దివారాత్రాలు కష్టపడి సంపాదించిన డబ్బులో యెప్పుడో ఓ నాల్గు రాళ్లను చేతిలో పడవేసినా - ఓ చీరగుడ్డగాని - కొని తెచ్చినా ఉబ్బి పోతున్నాం. అడుగులకిమడుగులు పరుస్తున్నాం. అంతేకాని తక్కిన సంపాదనంత యేంజేశావని అడుగుతున్నామా? తిరువీధులు వేంచేసి, వచ్చేదాక ఎంత రాత్రీ దాక అయినా, మడి గుడ్డ కట్టుకోని చలికి కులకులకూస్తూ, గంటలాగ దీపం పెట్టుకోని, కంట్లో ఒత్తి పెట్టుకోని యెదురు చూస్తుండవలసిందే కాని తీరా వచ్చాకనైనా యెక్కడికి వెళ్లావు ఇంతరాత్రి దాక అని అడుగుతున్నామా?

పద్మ - (వెల వెల పోయి) అడిగి బ్రతకటం కూడానా?

అన్న - ఆడది గాని ఓ నాలుగణాలు పెట్టి గాజులు పెట్టించుకున్నా, ఓ రైక గుడ్డకొన్నా అడిగినంత హంగామా. ఆ సంఘటన అనుభవించిన వాళ్లకే తెలుసు.

(సభలో - నిజం - నిజం - అని కేకలు)

అన్న - ఈలాంటి దుర్నయాలు యెన్నోవున్నాయి. నాటినన్నిటినీ తొలగించు కోవడానికే ఆడజాతి స్వాతంత్ర్యం స్థిరపడాలి. పురుషునితో సమానమైన హక్కు - స్త్రీకి ధ్రువపడాలి.

(తెఱలో బిచ్చగాని పాట)

దేవుడిచ్చినా - మానవత్వమున, చైతన్యంబున, బుద్ధిబలమున - భార్యాభర్తల శబ్దార్థంబున స్త్రీ పురుషులలో యెచ్చుతగ్గులా! త్రోసిపుచ్చకండి - బాబు - ఆడజాతికి స్వాతంత్ర్యమిచ్చి - కీర్తిని పొందండి॥

అన్న - (ఆలకించి)వింటున్నారా? బిచ్చగాని మాటైనా కోట్లకి విలువదీరింది. మానవజన్మంలో యేమి, బుద్ధిలో యేమి ఆడ - మగ కేటాయింపు. అసలే లేదు. అన్నిటికి విలువైన మాట - భార్య, భర్త - అనే రెండు

శబ్దాలకి అర్థం భరించునది భార్య, భరించువాడు భర్త – అని ఒకటే కనుక భర్తకెలాంటి స్వాతంత్ర్యం వుంటుందో భార్యకెలాంటి స్వాతంత్ర్యం వుంటుందో భార్యకలాటి స్వాతంత్ర్యమే వుండాలి; ఉన్నది కూడా. ఒకవేళ ఆచరణలో యీనాడు లేకున్నా తీసుకోవచ్చి తీరాలి. స్త్రీలందరు నడములు బిగించి ముందుకు రావాలి. సమ్మెలు సాగించాలి. కష్టమును సహించాలి. తుదకు సంతానం మీది ప్రేముకు సైతం కొంత యెడమివ్వాలి.

– మగళ్లు కూడా సమ్మె కట్టారటగా మనతో సంబంధం లేకుండా వుంటామని.

– (నవ్వి) "విప్రుని అలుకయు, తృణహుతాశనంబు దీర్ఘమగునె?" అన్నారు. అదెంత సేపు నిలుస్తుందిలే. "ఆలుమగల పోరు అద్దం మీది పెసరగింజ అన్నాట్ట.

– ఇందిరమ్మక్కయ్య యింట్లో విఠల్ పార్టీవారు సొరకాయలు నరుకుతున్నారట – గీతాలు కోస్తున్నారట –

– (సభనంతా కలియజూచి) అదేమి యిందిర రానట్లుందే.

– రాలేదంటే యేదో కారణం వుంటంఉది. గాని – నిజానికి ఆ దంపతులవంటి వారే అందరైతే – లోకానికి 'ప్రపంచం' అనే పేరు పోయి 'ఆనందం' అనే పేరు వచ్చెడిది. అలా కాకపోవడం నుంచే మనమీనాడు సమ్మెతో అవసరం కలిగింది. అయినా ఎన్నోవాళ్ల మన సమ్మెకి అక్కర్లేదు. నేడు రేపట్లోనే అంతా కుదురు కోనివస్తుంది. గాని – ఈ స్వల్పకాలంలోనైనా నిన్న కాంతమ్మగారు చెప్పిన మాటలన్ని – అక్షర అక్షరం –తు. చ – తప్పకుండా – గుండె నిబ్బరం చేసుకోని అనుష్టిస్తే రెండు దినాల్లోనే నీమగుడు నీకు "దాసోహ" మంటాడు – "నీవే తప్పు ఇతఃపరమ్మెరుగ మన్నింపగదే దీనునిన్ – రావే" అంటాడు.

– (నవ్వును, సభలో అందరు నవ్వుదురు)

– (విచారించి) ఒక్క చిక్కు వస్తుందేమో మరి పాపాయిలగతి?

అన్న - అన్నీ మగాడే చూచుకుంటాడు.

పద్మ - ఏం చూసుకుంటాడు - ఏడుస్తుంటే ఓదార్చుతాడా? పాలిస్తాడా?

అన్న - ఆ దేదీచాతగాక పోతేనే మన సమ్మెకి శీఘ్రంగా ఫలం దొరుకుతుంది. (తెఅదింపవలెను)

# 5వ దృశ్యము

ప్రదేశము - విఠల్ ఇల్లు.

ప్రవేశము - విఠల్ శాలువ కప్పుకోని మంచంపై పడకలో కూర్చుండి యుండును. సుధాకర్ ప్రవేశించుచుండును.

సుధా - (ప్రవేశించి మంచము వద్ద నిలిచి) ఇంత రాత్రి కూడా బైటి తలుపు తెరిచి ఉంచావేంరా విఠల్, చోర్ దొంగల హడావిడి వినడం లేదా?

విఠల్ - మా రాణిగారు యింకా రాలేదు రా సుధా!

సుధా - ఊళ్లో - ఒకరి రాణీగారు యింట్లో వుంటే మీ రాణీగారు యింకా రాలేదని నీవు చింతపడి బాగుండెడిఏమో - తలుపు మూసుకొని పండుకోకపోయావా?

విఠల్ - కన్ను పోదుచుకొన్నా నిద్రరావడం లేదురా.

సుధా - గనుకనే - నేనిలా రావడం కూడాను.

విఠల్ - ఐతే - కూర్చో - లోకాభిరామాయణంతోనైనా పొద్దు గడుపుదాం.

సుధా - తెల్లవారితే సమ్మె - యింకా లోకాభి రామాయనం యెందుకు. (కూర్చుండును).

విఠల్ - కర్తవ్యం విచారించుకుందామంటేవేం.

సుధా - (నవ్వి) ముందుగా విచారిస్తే చెవిటి అల్లునికథౌతుంది. యీ రాత్రి యెలాగ్గడపాలో విచారించుకొంటే కాలు యిప్పటికి.

విఠల్ – ఇలాగే – గుడ్లు మిణకరిస్తూ – నడిమంచంలో కూర్చుండి. పేకాటైనా వేతామంటే మనసు యింత గంద్రగోళంగా వుంటే ముక్కలైనా పోల్చజాలుతామా?

సుధా – (స్మృతినభియించి) మరిచి పోయా ఆవలివాడలో బుర్రకథ నడుస్తున్నదట కదా!

విఠల్ – మన కథ యిలా నాటకమై పోతూ వుండగా మరోకథ కూడా కావాలా, మనకి – ప్చు.

సుధా – ఏమో కొంచెము ఉప్పస – విచారానికి కొంచెం ఎడబాబు. పోయి వత్తామేమిరా?

విఠల్ – (విచారించుచుండును)

సుధా – మునుర్లపండుగ ముందుంది. ఇప్పుడే వడిపించుకోకు విచారమంతాను.

విఠల్ – (లేచి) మరి మనం బైటి తలుపు బంధించి వెళితే –

సుధా – రాణిగారు కాని వస్తారేమో –ఐనా? అంత భాగ్యమా? ఆశాయేమీన్ని పెట్టకోకు – రేపువాళ్లకి యెంత పని వుంది – యెంత ఆలోచన వుంది – వాళ్లెక్కడ వస్తారు యింతట్లో। (లేచి నిలుచును).

విఠల్ – (లేచి తాళము చేత పట్టుకొనుచు)

(ఇరువురూ నిష్క్రమింతురు).

## 6వ దృశ్యము

ప్రదేశం – పురవీధి

పారిజాతం – బుర్రకథ



17538

# 7వ దృశ్యము

ప్రదేశము – సుధాకరుని ఇల్లు; ప్రవేశం సుధాకరుడు వంట చేస్తుండును.

ప్రవేశము – (చేతిలోని వెదురు గొట్టం విసరిపారవైచి, చతికెల కూలబడి, రెండు చేతులా కన్నులు నులుముకుంటూ) ఛీ ! దానమ్మ కడుపుమాడ ! యిక పోయిమండదూ – అన్నం వుడుకదూ ! వట్టి పచ్చి తుమ్మ కట్టెలు ఊదీ – ఊదీ బుగ్గలు వాచిపోయె – పొగకికండ్లు పాడైపోయె. ఇక నాచాతకాదు నాయనా! దినం ఎలా తగలేడుతున్నారో కాని. సై – అంటే వంట తయారై పోయేది. ఈనాడెంతకూ సిద్ధం కాకపోవడం యెందుకు? (విచారించు) బియ్యం కొంచెమే అయినా పెద్ద గిన్నె పెట్టి దాన్నిండా నీళ్లు పోస్తిని త్వరగా ఉడకాలని (గంటెతో కలియబెట్టి) మెతికేది పైకి రాలేదేమి? (గరిటతో నీరెత్తి ఆశ్చర్యముతో) అరే! పోసిన బియ్యం యేమైనట్లు? గిన్నెకు రంధ్రం గానీ వుండి కారిపోయెనా? (గరిటలో నీటిని పరీక్షించి) ఓహో – నీరంతా తెల్లగా అయిపోయిందే ఏదో కారణం వుంటుంది – మావారేమన్నా మంత్రంగానీ వూదారా! (పాత్రలో నీరు మరల మరల పరిశీలించి) ఆc – ఈ నీరంతా ఇంకిపోతే అన్నం తయారవుతుందేమో? (గరిటెను కిందపారవైచి నిరాశతో) అలాన్నం సిద్ధమయ్యే సరికి – శ్రాద్ధం పెట్టవలసిందే – ఆకలి దహించుకు పోతూవుంది – విరల్ ఇంటికైనా వెళ్ళి ఏమైనా వుంటే తిని వస్తా – ఇంతలో అన్నం వుడుకుతూ వుంటుందేమి? ఈపాడు పల్లెటూళ్లో వో హొటలైనా లేదు–

(లేచి నిష్క్రమించును.)

# 8వ దృశ్యము

ప్రవేశం – విరల్ గృహము

ప్రవేశము – విరల్ రోటిలో వడ్లు పోసి దంచుచుండును.

విఠల్ – (విసుగుతో) దుంపదెగ. తెల్లవారినప్పణ్నుంచి దంపుతూ ఉంటే ఇప్పటికి పొట్టంతాచూ ఇప్పటికి పొట్టంతా చూర్ణం కాలేదు. బియ్యం గింజ వొహటి కూడా గట్టిది పైకి రాలేదు. ఇలా ఇంకెంత సేపు దంచాలో యేమేడ్పో (రోకలి క్రిందబడవైచి చేతులు చూచుకొని) ఈశ్వరా! చేతులు యెఱ్ఱపడ్డమే కాదు. సంధి లేకుండా పొక్కి పాడైపోయావి. (చతికిలబడి – చెమట దుడుకుచు కొనుచుండును).

సుధాకర్ – (ప్రవేశించి) ఇంకా వడ్ల దంపకంతోనే పొద్దు గడుస్తూ వుందిట్రా, విఠల్! అన్నమేమైనా సిద్ధం చేశావేమో తిందామని వచ్చాను. కడుపు లాక్కోపోతుందిరా. రాత్రి–మరి–పస్తే అయె.

విఠల్ – లాక్కోపోందేవరికి? గాని నీవింకా వండుకోనే లేదా?

సుధాకర్ – ఇంకా సిద్ధంకాలేదు. బియ్యం సాంతంగా నీళ్లలో కరిగిపోయావి గాని – నీరంతా ఇంకితేగా అన్నం బైట వచ్చేది? నీరు ఇంకడం లేదు.

విఠల్ – ఐతే కొంత వరకు నెట్టుకోజాలావన్నమాటే.

సుధాకర్ – ఏంలాభం? అకలి కందనప్పుడు! నీవేమైనా వెలిగించావేమో తిందామని వచ్చాన్రా.

విఠల్ – (నిరాశతో) నా వేలిగింపు ఎంతట్లో వుందో చూస్తున్నావుగా – ఎన్నాళ్లు దంచినా పొట్టంతా మెదిగే వాళకం లేదు. (లేచి దంచిన పదార్థం చేత దెచ్చి చూపును) బియ్యపు గింజే కనబడదు.

సుధాకర్ – (తన చేత గొని పరిశీలించి) ఇదిగో, ఉన్నావిగా – సన్నబియ్యం గావచ్చు. పొట్టంతా మెత్తగా మెదగకుంటేమానె. మెదిగినంత వరకు చెరుగుకాని – (అర్థోక్తియందు).

విఠల్ – సులభంగా చెప్పవచ్చును – చేసేదే కష్టం – ఎలా బాగు చెయ్యాలో కానీరాదు.

సుధాకర్ – దానికేం మహా విద్య కావలి? చేట్లో బోసి చెరగడమేకా? గాని – ఆ చెరిగే అప్పుడు చేట క్రిందయేవో చిరుతలు వాయిస్తార్రా! చిటుకూ

చిటుకున చప్పుడయ్యేలాగ.

విఠల్ – అదేం మొట్టో! నాకా గొడవేమీ తెల్యదు. చేటైతే తెస్తా – (నిష్క్రమించి చేటతో ప్రవేశించును).

సుధాకర్ – (చేటను తీసుకొని, మెదిగిన వడ్లలో కొంత దానిలో పోసి చెరుగును పొట్టుతో పదార్థము క్రిందపడును. మరల మరల ప్రయత్నించి) వుహూఁ అలాక్కాదు. చిరుతలు వాయించుకుంటూ చెరగంది పొట్టు వేరైవో నట్టుందిరా – ఏం బుద్ధి. ఇంట్లో వెతుకు మీ రాణిగారెక్కణ్నైనా దాచారేమో.

విఠల్ – నిష్క్రమించును.

(చంకన తాటాకు వ్రేలాడుచుండగా చేత తాటాకులతో బుట్టనల్లుచు బిచ్చపుకాంత ప్రవేశించును).

బిచ్చపు – (దీర్ఘోచ్చారణముతో) ధర్మలోగిలి – భాగ్య లోగిలి – రంగమ్మగారు – అంశగల తల్లి – కొమాళ్ల తల్లి – లక్ష్మమ్మగారు – భాగ్యశాలియెయ్యమ్మా – చేతిలో తాటాకు గిలకకాయ ఆడిస్తూ) సూదులున్నాయి – కచ్చకాయలున్నాయి – కై చిప్పలున్నాయి.

సుధాకర్ – (ఆశతో) దేవుడు తోసుకోవచ్చినట్లు వచ్చావే – అమ్మీ – కాస్త యీ వడ్ల దంపుడు పొథం చేసి పెట్టు – భిక్షం పెట్టిస్తా – పైసా – బియ్యం కూడా పెట్టిస్తా, కొంచెమే వున్నావిలే.

బిచ్చపు – (యీసడింపుతో) ధర్మతండ్రివే నాయినగారు! బిచ్చగాండ్లతో పని చేయించుకోండి. భాగ్యమంతులు – పున్నెమొస్తుంది.

సుధాకర్ – ఉరకే కాదుగా –

బిచ్చపు – (మరలిపోవుచు) ఊరికే బిచ్చంపెట్టననరాదు. (నిష్క్రమించును).

విఠల్ – (ప్రవేశించి ఆశ్చర్యంతో) బిచ్చగాండ్లలో కూడా యీ పరివర్తనం కలుగాలి – ఏమిరా సుధాకర్! ముందు గతేమిరా?

సుధాకర్ – చిరుతలు వెతకమంటే వెతకవు. (మరల దంపుడు చేసిన పదార్థం

చూచి) సన్నబియ్యమే కాదురా, పిండి కూడా వుంది. పిండెక్కడిది?

విఠల్ – (మొగము వెలవెలబోయి) నేనెక్కణ్ణుంచి తెస్తా – బియ్యంలో పిండి అలాగే అవుతుందేమో? (చేటలో పోసి ఎగరవేసినట్లు చెరుగుచుండును).

సుమతి – (గది నుండి వెలుపలికి వచ్చి) పిండి యెక్కడిదంటున్నారా ఠాకూరుగారు? బియ్యం చేశాక పిండి విసరితే ఆకలిగొని వచ్చిన తమ్ముడి రొట్టికి ఆలస్యమౌతుందని మీ అన్నయ్యగారు వడ్ల నుంచే పిండి తీశారు. తెలిసిందా, ఇది డైరెక్టు మేథాడే కాక – క్రొత్త ఇన్వెష్టిగేషన్ కూడాను. (నవ్వును).

విఠల్ – (మొగము చిట్లించుకొనుచు) వేళాకోళం (సుధాకర్‌తో) ఎంతసేపు గుప్పుగుప్పునా చేట్లో ఎగురుతూ వుంది. క్రింద పడెనో అంతా కలిసి పడుతుందే కాని – పొట్టు మాత్రం కేవలంగా పడటం లేదు వేరై.

సుధాకర్ – ఎలా వేరౌతుంది. చిరుతలు వాయిస్తూ చెరగకుండా. నీవు నమ్మవు. చూళ్లేదేమో – నేనెప్పుడూ చూస్తూనే వుంటాను. చేటతో చెరగడం మొదలు కాగానే చేట క్రింద చిరుతల మ్రోత మొదలౌతోంది అయితే అప్పుడప్పుడు మీటర్ మాత్రం మారుతుంది. జాతి భేదాల సప్త తాళాలు చేట చెరుగుట్లో వుండాలేమో?

విఠల్ – ఆ గొడవ నాకేమి తెలియదు రా, సుధా!

సుధాకర్ – (సుమతితో) వొదినేగారు –

సుమతి – (పరధ్యానముగానున్నట్లు నటించును).

సుధాకర్ – (కొంచెం బిగ్గరగా) మిమ్మల్నండే పిలుస్తున్నాను సుమతమ్మ వదినా.

సుమతి – (తిరిగి చూచి) యేమండి విశేషం?

సుధాకర్ – చేటతో చెరిగే అప్పుడు మీరు వాయిస్తారే చిరుతలు – అవి కాస్తా యిప్పిస్తారూ – దయచేసి – ఎక్కడున్నావో చెప్పనైనా చెప్పండి.

సుమతి – భక్త వేషం వేసుకొని మీటటానికి చితారా సంపాదించుకోండి మొదలు. ఆనక అవే వస్తావి చిరుతలు. (నవ్వును).

విఠల్ – (కోపంతో చేట క్రింద విసిరికొట్టి) వాళ్లు మనకెలా చెప్పుతార్రా! అందుకే వాళ్లకి ఆడవాళ్లని పేరు. అంటే అక్కడ వుండే వాళ్లని – ఎక్కడో తెగలుసా? మగాళ్లకి యెదురు తటు – యిర్రి కొమ్మంటే బర్రె కుమ్మనడం.

సుధాకర్ – (ఏదో విచారించి) మనకెందుకు వేరూరిపూసు.

సుమతి – (నవ్వుతు) అదీ కూట్లకి విలవైనమాట. (గదిలోకి నిష్క్రమించును).

సుధాకర్ – (విచారించి) ఈ పని మన చాత అవదు యిప్పటికి మా యింట్లో అన్నం అయి వుంటుందనుకుంటాను. భిక్షపతి యిల్లోసారి తొంగి చూచిపోయి తిందాం. పాపం – అతగాడి వాళకం ఎలా ఉందో – పిల్లలు గలాడు – వయసు ముదిరినవాడు – శిష్టూ కూడాను.

విఠల్ – (తలఊపి) పద.

(ఇరువురు నిష్క్రమింతురు).

## 2 దృశ్యము

ప్రదేశము – భిక్షపతి యిల్లు

ప్రవేశము – భిక్షపతి పట్టు ధోవతి కట్టుకొని వంట యింటి నుండి మరసాలలోనకు వచ్చుచుండును. ఉయ్యేలలో కాంతాయ యేడ్చుచుండును.

భిక్షపతి – (తోట్లెలో యేడ్చుచున్న పిల్లవాని వెతుకుని) కాంతాయ్. వంట చెయ్యొద్దు. మా అయ్యావు గాని, యేడ్వకు వో గంటైతే – అది అయిపోతుంది – బుచ్చయ్యతో సుధాకర్ బాబు చెప్పంపడం నుంచి – అన్నం – పప్పూ – నీళ్లు పోయకుండానే త్వరగా వండి దింపాను. ఆకలాబాబు! సాకంగాని పోయి మీద వేసి దింపానంటె – తొందర

తొందరగా దేవునికో రెండుద్ధరణుల నీరు యెగరవేసి – నీకింత పెట్టాకనే మాధ్యాహ్నికం అదీ చేసుకుంటాను. ఏడ్వకు – బాబూ – ఏడ్వకు. (ఉపలాలించుచు చంకనున్న పిల్లవాణ్ని ఎగరవేయును. కాంతాయ యింకను మిక్కుటముగా యేడ్చును భిక్షపతి పట్టజాలని కోపముతో) కుంక వెధవ! బ్రతిమిలాడిన కొద్దీ మరీ కుర్రెక్కుతున్నావు. దిక్కుమాలిన పోలిక యెక్కడపోతుంది. (కఠిన స్వరముతో) వూరుకో! చంపేస్తా మరి. (కాంతాయ యింకను పెద్దగా యేడ్చును). తన్నుకు లొంగేజాతి దానోహాలకి లొంగుతుందా! (చెంపపై కొట్టును. కాంతాయ కెవ్వున కేకవేసి, ఊపిరి బిగబట్టును. భిక్షపతి గాబరపడి యెటుతోచక దుఃఖస్వరముతో బిక్కమోర పెట్టి) ప్రమాదం – ప్రమాదం – చెంప ఆయుప్పట్టు కావచ్చు – ఎలా బ్రతుకుతాడు – ఎందుకొట్టితి. (ఇటు అటు తిరుగుచుండును. కొంతసేపునకు కాంతాయ ఊపిరి తెమల్చుకొని బావురని యేడ్చును. భిక్షపతి కొంత స్వస్థ పడి) బ్రతికాను. మరెన్నడూ ఇలా చేయకూడదు. లెంపలు వాయించుకుంటాను. (ఉట్టిమీది పాలముంత – గూటిలోని గిన్నె తీసికొని, కాంతాయను ఒడిలో పెట్టుకొని కూర్చుండి, పాలను గిన్నెలో పోసి) బాబు! కొంచెం పాలు తాగి పండుకో – నిద్ర లేచేసరికి – వంటా దేవతార్చనం కూడా అయిపోతుంది. (త్వరగా పాలను త్రాగించును. ఏడ్చుచున్న కాంతాయ భిక్షపతి పొట్టపై బళ్లున క్రక్కును. అసహ్యముతో లేవబోవుచుండగా పట్టు పంచెపై – ఒడిలోనున్న కాంతాయ మలము విడుచును. ఓకరించుకొనుచు బాలుని క్రింద విడచి భిక్షపతి లేచును. బాలుడు ఏడ్చుచు క్రిందపడి గిజగిజ తన్నుకునగా మలము కాంతాయ వంటి నిండ అంటును. భిక్షపతి విసుగుతో) ఎక్కడి పీడా కారం రా రామచంద్రా! ఈ అసహ్యం నుంచి యెలా విముక్తి పొందడం, కదిల్తే మరో దిక్కున అంటుతున్నది. వాసనకి ముక్కులు పగిలిపోతున్నవి. ఏడ్పునకు పడలేక అడ్డమైన గడ్డల్లా మేపుతారు ఆడవాళ్లు కుర్రాళ్లకి. దాంతో దుర్వాసన – అజీర్ణ ప్రవర్తులు – ఇదీ సౌభాగ్యం! ఇప్పుడు నేనీ దుర్యోగం నుంచి ఎలా పారం ముట్టడం – ఆ బొట్టికాయనెలా శుద్ధి చేయడం – ఇదెక్కడి ఖర్మంరా యీశ్వరా!

(పద్మ గదిలోనుంచి వెలికి వచ్చి మరలిపోవును. భిక్షపతి పద్మ దిక్కు చూచి) పద్మా! పద్మ! తొంగి చూచి మళ్లీ పోతున్నావేమి? నరక కూపంలో బడిచస్తున్నా. కొంచెం వచ్చి కావల్సిందే చూడు. నీల్లు కాగబెట్టు. ఓ కొల్లాయి గుడ్డ తడిపి నా మీద పారవెయ్యి. ఇంత ఇప్పపిండో కూకుడుకాయ బెరడో తెచ్చి స్నానం చేయించు మొదలు కుళ్లాణ్ని చుచుకో. ఊఁ కాస్త రావమ్మా! నీ పుణ్యం కాని.

పద్మ – (గదిలో నుంచి) ఎందుకులెండి – ఆడదాని వాసన మీకు –

భిక్షపతి – అయ్యో – రావమ్మ – తరువాత ఆ శీలం –

పద్మ – (గది నుంచి) అయితే ఇంకాస్త పత్రిక చదివేసి వస్తా.

భిక్షపతి – చస్తున్నాను రావే అంటే చద్దన్నం తినివస్తా అనడం యేంవాళకం!

పద్మ – నవ్వుచు మీ దయవల్ల నాలుగు సంతానాల బడిశాను. ఈ ఐదేళ్లలో నాకెన్నడు కాని లభించని నరిక కూపం సరగా ఓ రెండు జాములైనా కాలేదే అప్పుడే లభించిందంటే యెవరైనా నమ్ముతారా?

భిక్షపతి – చస్తుంటే చూస్తావుటే! దుర్వాసన భరింపలేకున్నాను.

పద్మ – చావడమెందుకు? మహారాజులా ఆడ వాసన తలక్కుందా వెయ్యేండ్లు బతకండి.

భిక్షపతి – (వితాకుపడి) శరం తల్లి కడుపు మాడ. మరి కర్తవ్యం? చెరువుకే వెళ్లాలి. పిండి – బండలు యెలా లభిస్తావి – బద్ద యిసుకో – రేగడి మన్నో (విచారించి) మరి కాంతాయ గతి!

(సుధాకర్, విఠల్ ప్రవేశించుదురు)

విఠల్ – (భిక్షపతిని చూచి) అదేం వాళకం భిక్షపతి?

సుధాకర్ – ముద్దుకు కుళ్లాణ్ని యెత్తుకుంటే కిందామీదా చేసుకున్నట్లుంది.

భిక్షపతి – (విసుగుతో) నా శ్రాద్ధం ముద్దు! ముందు నన్నుద్ధరించండి. మాలక్ష్మీ పద్మాలయా పదా – గ్రుడ్లు పెట్టుకొని యీ వినోదం చూచి మరీ పోయింది గదిలోకి.

సుధాకర్ – ఐతే బావి మీదికి నడవండి. గాని – అపనిషత్వారాయాణం మీరు చేసుకోండి. శతపటాభిషేకం మేం జేస్తాము.

విఠల్ – (సుధాకరునకు చేతులు చూపి) ఎలా పొక్కిపోయిందో చూచావా? గనుక చేత్రాడు లాగలేన్రా –

సుధాకర్ – ఐతే కుఱ్ఱాణి పని చూచుకోయేం నేను భిక్షపతిని స్నానం చేయిస్తా (సుధాకర్ భిక్షపతి నిష్క్రమింతురు).

విఠల్ – (నీళ్ల కుండల యొద్దకు కాంతాయనుకొని పోయి ఓకారించుకొనుచు కడిగి తెచ్చి, దండెము పైనున్న చీరతో తుడిచి, అంటీ అంటకుండా కుఱ్ఱాణ్ని పట్టుకొని గది ముందరికి వచ్చి) అమ్మా! పద్మ పిల్లవాడు యేడ్చీ, యేడ్చీ సొక్కిపోయాడు. వఖసారి పాలిచ్చి నిద్ర పుచ్చమ్మా – నీ పుణ్యం – పసి పాపాయి.

పద్మ – (గది నుండి) ఆడదాని వాసన తలక్కుండా సంసారం వెళ్లతీసుకునే మహానుభావులు మావారు. గనుక అన్నీ వారే చూచుకుంటారు. వఖ పాలేం ఖర్మం – పెరుక్కూడా –

(తెఱలో – పద్మావతీ దేవి గారు! వంటలు సిద్ధమయావి – విస్తళ్లు కూడా వేశారు. త్వరగా రండి)

పద్మ – (గది తెఱచుకొని వచ్చి వీధిలోనికి నిష్క్రమించును).

విశ్వ – (నిర్ఘాతపడి) తస్సాగొయ్యి! పెంకితనమంటే యీలా వుండాలి.

(భిక్షపతి సుధాకర్ ప్రవేశింతురు).

విఠల్ – (అటు చూచి) అయిందా స్నానం?

సుధా – ఆ – ఓ నూరు బిందెల నీళ్లతో –

భిక్షపతి – (శరీరం చూచుకుంటూ) అయినా – అంతా పోయిందో లేదో–

విఠల్ – (భిక్షపతితో) పాపాయి యేడ్చి యేడ్చి సొమ్మసిల్లి నిద్రపోయాడు. పాలుగుడుపమని యెంత బ్రతిమాలినా గదినుండి బైటరాక వీధి నుంచి యెవరో పిలువగానే గబా గబా వెళ్లిపోయారు మీ దేవిగారు.

పాపాయికి పాలిచ్చే పూచీ నీకే అనుగ్రహించి మరీ వెళ్లారు. తెలుసా!

భిక్షపతి – (వెలవెలపోయి చూచును).

సుధా – (పెదవి విరచి) వూరంతా వొహాటే మచ్చు.

విఠల్ – కాకేమి? కూడా పలుక్కొని చేసిందేకా?

భిక్షపతి – అయితే – ముందు కర్తవ్యం?

నరహరి – (మెల్లగా ప్రవేశించును)

సుధా – (అటు చూచి) భోంచేశావుట్రా! నరహరి!

నరహరి – (నిస్పృహతో) ఇంకేం భోజనం? భోజన యజ్ఞానికి రాత్రే పూర్ణాహుతి అయిపోయిందిగా!

భిక్షపతి – తినలేదన్న మాటేనా?

నరహరి – వండితేగా? ఉదయం నుంచీ – ఊద్పు – నీరు చిలకరించడం యిప్పటికి సరిపోయింది. నడుములు అవి కిలార్చుకోపోతున్నావి. వండుకొందామంటే బియ్యం లేవు. దంచుకుందామంటే చేతకాకుండా వుంది. బియ్యం ఇక్కడేమైనా వుంటావని ఇలా వచ్చాను.

విఠల్ – మా యింట్లో దంచి సిద్ధంగా వున్నావి – చెరగవస్తే చెరిగి తీసుకో వెళ్లు – వండ వస్తె యెలాగో యింతవండి మమ్మల్ని పిలిస్తే వచ్చి ఆరగిస్తాం.

నరహరి – (నిర్లక్ష్యంగా) వంట మాటేం? బియ్యంలో నీరుపోసి వొక పొయ్యి మీద – పప్పులో నీరు పోసి డ్రెహ పొయ్యి మీద – బుక్కలూ – వుప్పూ – జీరం – నూనె కలిపి శాఖం వొహ పొయ్యి మీద వేశామంటే క్షణంలో అన్నీ సిద్ధం –

విఠల్ – గాని, దంచిన పొట్టు చేట్లోవేసి చెరగవచ్చునా, మొదలు అది విచారించు. మాకెవరికీ సాధ్యం కాలేదు.

నరహరి – (అనుమానించుచు) నా – కూ –

సుధా - చిరుతలు వుంటే తంటాలు పడుదునేమో - అవి లేవు.

విఠల్ - (సహేలనం) మావారుంటే మంగళ్ని సులభంగా పిలుచుకో వత్తురు గదా అందిట యెవర్తో బోడెమ్మ.

భిక్షపతి - ఎలా గడుపుదాం రా, సంసారాన్ని.

నరహరి - ముందేమైనా తింటే తరువాత ఆ విచారం.

సుధాకర్ - సరే- కాని - ఆ తిండియెలా చిక్కడం (సస్మృతి) మా యింట్లో సిద్ధమైన వంట తెల్లనీరు.

నరహరి - సె వెళ్లి వచ్చాగా - మీ యింటికి పోయి - పోయి నిప్పు ఆరిపోయింది. పాత్రలో సుద్దనీరు వంటి తెల్ల నీరుంది. అదే నా నీవు వండుతున్న వంట?

సుధాకర్ - (వెలవెలబోయి మిన్నకుండును).

విఠల్ - (విచారించి) మోహన్ యింటికి వెళదామా? ఏమన్నా లభిస్తే అక్కడే-

భిక్షపతి - (సంశయించుచు) యీ వాన చినుకులు ఆ యింటిమీద పడకుంటేగా.

సుధాకర్ - (కొంచెమాగి) ఆ యింటిమీట వేరు. ఇంత పాపం అక్కడ వుండదు. మోహన్‌గానీ కనికరించి యిందిరతో చెప్పాడంటే - పాపం - యింత వండి మనమొహాన తప్పకుండా పడివేస్తుంది.

నరహరి - (విచారించి) ఆడపాటీకి వంటలు అక్కడే అవుతున్నట్లు నా అనుమానం.

భిక్షపతి - (విచారించి) ఐతే - వెళదాం - మరి -

సుధా - పాపాయిని చంక బెట్టుకో -

భిక్షపతి - ఎక్కడి ప్రారబ్ధం రా.

(భిక్షపతి కాంతాయను చంకబెట్టుకొనును).

అందఱు నిష్క్రమింతురు.

# 10వ దృశ్యము

ప్రదేశము - మోహన్ యిల్లు

ప్రవేశము - మోహన్ తాంబూలం నములుతూ పడక కుర్చీలో కూర్చుండి యుండును. ఇందిర తాంబూలం పళ్లెరం చేతబట్టుకొని ప్రక్కన నిలిచయుండును)

మోహన్ - ఇహ వెళ్లి భోజనం చెయ్యరాదు, యిందిరా!

ఇందిరా - విన్నారా! మీ వారంతా ఎండుతున్నారట.

మోహన్ - మీ వారు కూడా డిట్టో - అంచేత మనవారంతా అందామేం?

ఇందిరా - ఎందుకు? వంటలయ్యావటగా - విస్తళ్లు వేశారని కూడా పిలిచి పోతేను.

మోహన్ - అంతా వట్టి అబద్ధం - పిలువాలి అన్నది నిన్నటి యేర్పాటు. మగాడుండాటుగా యెవడైనా బ్రెహ యింట్లో వొహడు. ఆ యింట్లో వాండ్లు అడుగుపెట్టకూడదాయె. ఇక వంట యెలా సాధ్యం? వట్టి మన యింట్లో తప్ప.

ఇందిరా - ఐతే - మనం మనవాళ్లంతా అనే అందాం - గాని మీ వాళ్లలా అంటారని నమ్మకమా?

మోహన్ - మళ్లా మీ వాళ్లంతా అంటావేం? మనవాళ్లంతా అను.

(మంగళగిరి వీధి నుండి పరుగున లోనకు ప్రవేశించును).

మోహన్ - ఏమిట్రా అబ్బాయి! అలా పరుగెత్తుకొని వచ్చావు?

మంగళ - (ఎగపోయుచు మాట్లాడజాలడు)

ఇందిరా – ఏమిట్రా విశేషం మంగళ?

మంగళ – అమ్మోయ్ – వాళ్లు – వత్తు – నాకు.

మోహన్ – వాళ్లెవర్రా?

మంగళ – ఊఁ – వాళ్లే – మరే వచ్చి – మన –

ఇందిరా – విఠల్ కక్కయ్యా వాళ్లూనా?

మంగళ – ఊఁ (వీధిలోనకు పరుగెత్తును)

(కాంతాయనెత్తుకొని భిక్షపతి – విఠల్ – సుధాకర్ – నరహరిలోనికి ప్రవేశింతురు).

మోహన్ – (లేచి) రండి – రండి –

(ఇందిర మంచము వాల్చును. అందరు మంచముపై కూర్చుందురు. కాంతాయను ఇందిర యెత్తుకొనును. భిక్షపతి ఆశ్చర్యానందములతో చూచుచుండును).

విఠల్ – ఇప్పుడే భోంచేసినట్లుందేమిరా, మోహన్!

మోహన్ – ఆఁ ఇంకా చేతి తడి ఆరలేదనవచ్చును.

సుధాకర్ – (ఇందిరను చూచుచు) ఇందిర వంట చేసేనా?

ఇందిరా – (నవ్వుతూ) అన్ని విధాల సమర్దులైన మీవలె గారుగా మీ అన్నగారు.

మోహన్ – ఇందిరగాని వంట జేయకుంటే నాకోసమని ఇవాళే ఆవిర్భవించేది యేకాదశీ హరిబాసరం. గాని మీకింకా భోజనం కానట్లుందే.

నరహరి – (లజ్జపడుచు) నీ ఊహ యెన్నడు తప్పింది కనుక!

ఇందిరా – ఒక్క – ఆంటి స్త్రీ పార్టీని గురించి మీతో అనుకూలించడానికి తప్ప.

విరల్ – అలా అనుకూలింపకపోవడం మాకిప్పుడేమైనా అనుకూలించునేమో – గాని – వదినా – మీరింకా భోజనము చేయనట్లుందే మడితో ఉన్నారు.

ఇందిరా – (చిరునవ్వుతో) ఇంతమంది పురుష సింహాలకి లేని ఆకలి నాకే ఉంటుందా? మరే వచ్చి – మీకు పెట్టందే తిండం మర్యాదౌతుందా చెప్పండి.

సుధాకర్ – ఐతే – వదినెగారు మాకింత పెట్టి భోంచేస్తారన్నమాట.

ఇందిరా – కాకుంటే – నేను తిని – మీకు వడ్డించడం తగుతుందా?

నరహరి – తింటూ తింటూ, ఎంగిలి చేత్తో పెట్టినా తినేలాగ వుంది మా స్థితి.

మోహన్ – నరహరి! నిజంగా వండుకోనేలేదా – ఏమిటా సంగతి?

సుధాకర్ – ఇందిరగాని కనికరించి నాలుగు మెతుకులు పెడ్తే – తిని – తరువాత్త చెప్పజాలుతాం.

ఇందిరా – ఆడదానిచేతి అన్నం – ఎంత దోషం! ఇదేం పోయేకాలం! జాములోన్నె యింత మార్పు.

విఠల్ – వొదినే! మీ యింట్లో ఆడ – మగ కేటాయింపు లేదు. గనుక – యీ పుణ్యక్షేత్రంలో యే చేతి అన్నానికయినా దోషం వుండదు.

ఇందిరా – దోషం మాట అలా వుణ్ణీయండి. కొట్టి నరజ్జుల్ని – చేసిన శపథాలన్ని – విచారిద్దామేం ముందుగా –

మోహన్ – ఎవరో అన్నాట్ట – "పెరుగన్నంతో ప్రయాణం – ప్రవర్తితోని వర్తిం" అని – పాపం – యిందరు ఉపవాసం – ముందు – ఆ పని చూడు.

ఇందిరా – ఇందరే కాదు – అందరూను, అడవాళ్లంతా ఉపవాసమే.

భిక్షపతి - (ఆశ్చర్యముతో) అదేమి? అన్ని విధాలా సమర్థులు కదా!

మోహన్ - (శాంతంగా) ఎవరి సామర్థ్యమైనా మాటల్లోనే. (ఇందిరను జూచి) అది నిజమే అయితే భోంచేసి తప్పు చేశాము.

ఇందిరా - అందుకే నే భోజనం చేయంది. యిలా అవుతుందని అంచనా వేసుకున్నానండి.

మోహన్ - (తృప్తితో) మంచిమాట చేశావు గాని - వంట చెయ్యలా?

ఇందిరా - అంతా సిద్ధం - గాని - (అర్ధోక్తి యందు)

మోహన్ - ఆ - కాని యేమిటో అర్థనాకు ఆడవారెలా వస్తారనా?

ఇందిరా - అన్నపూర్ణమ్మ పిన్నిని వాళ్లని పిలుచుకొని రమ్మని మంగలగిరిని తోలేశాను - క్షణంలో వస్తారు. అంతా కోదండరామ స్వామి ఆలయంలోనే వున్నారు. గాని - ఆడవాళ్లకీ మగాళ్లకీ యిలాంటి తగాయిదా మరెప్పటికీ రాకుండా - (అర్ధోక్తియందు).

నరహరి - నాలుగు మెతుకులుగాని వేస్తివా - చేసిన దోషానికి లెంపలు వాయించుకుంటాం - చేయమంటే బహిరంగ సభలో మీ కాళ్లు పట్టుకొని ప్రమాణం చేస్తాము - ముందు ప్రాణాలను నిఅలపెట్ట చూతవూ - నీ పుణ్యం -

ఇందిరా - మగాని అక్కర్లు తీర్చదానికి ఆడది యంత్రం బొమ్మేకాని, దానికి స్వాతంత్ర్యం లేదంటిరి గదా - బొమ్మ పాదాలు పట్టుకోవడ మెందుకు?

మోహన్ - అలాగే ఆడవాళ్లు కూడా అనలేదా - నిజానికేమి? మగాడు ఆడదానికి బానిస. సంపాదించుకొని వచ్చే బానిస - మగాడికి స్వాతంత్ర్యం యెక్కడిది. ఇంత పెడితే తిని వుండే వాడికి - అని - మరి అలా

అన్నవాళ్లంతా కోదండరామస్వామి ఆలయంలో ప్రాణాచారం పడి వుండడమెందుకు?

ఇందిరా - ఇదంతా నీవు పొట్టి - అంటే - నీవు గుజ్జు అన్నట్లు.

మోహన్ - గనుక -భోజనాలయాక రెండు పార్టీలకి కాంప్రమైజు చేతాం కాని - వాళ్లని పిలిపించి త్వరగా విస్తళ్లల్లో మెతుకులు పడే అట్లు చెయ్.

ఇందిరా - క్షణంలో -
(తెఱ దింపవలెను).

## 11వ దృశ్యము

ప్రదేశము - మోహన్ ఇంటిలో చావడి.

ప్రవేశము - చాపలపై ఒకవైపు ఆడవారు ఒకవైపు మగవారు కూర్చుండి యుందురు. ఇందిర నిలిచి ఉపన్యాసమిచ్చుచుండును.

ఇందిరా - గనుక - ఆడవారికి మగవారికి అన్యోన్య సహాయం ఉండకుంటే సంసార రథం నడవదు. సంపాదించుకో వస్తున్నాననే గర్వం మగాడికి, గృహకృత్యాలని నెరవేరుస్తున్నాననే గర్వం ఆడదానికి ఎప్పుడూ కూడ్దని పని. ఆలుమగల కొరకు ఏర్పడ్డ యింటికి నేను అధికారినంటే నేనధికారిణినని తగవులాడ్డం సంసారాన్ని చెరుపుకోవటానికీ - సంసార గుండంలో ప్రకరణం భేదాన్ని పట్టి ఒకరికొకరు బానిసలగుట యజమానులౌట కూడా తప్పదు. ఏ సంసారమైనా ఆలుమగలు సంప్రతించుకొని చేయి కలుపుకోని నిర్వహించవలసినదే. మనస్పర్థలు - ప్రతిఘటింపులు సంసారం భంగం కావటానికే ఆలుమగలలో తలెత్తుతుంటావి. సంసారాన్ని నడుపుకోవాలసిన బాధ్యత ఆలుమగలు యిద్దరిపై సమానంగా వుంటుంది. ఓ సంసారంలో ఆలో - మగడో

సామర్థ్యం లేక వుండవచ్చు. ఆ సంసారం నడుపుకునే బాధ్యత సామర్థ్యం వున్న వారి యందుంటుంది. రెండు పెత్తనాలు నెత్తిపై వేసుకున్నామనే గర్వం యెప్పుడూ యెవరికి కూడనిదే. ఏదో గ్రహము వక్రించడం వల్ల మనలో యీనాడు పుట్టుగూడని యీ తగాయిదా పుట్టింది. రెండు జాముల కాలంలో రెండు తెగలను తికమకలాడించింది. కవులకు - ప్రదర్శకులకు మన యీ గాథ ఒక నాటకమై దొరికింది. అయినా వెంటనే మనకు పరస్పరం అనుకూల భావాలు పుట్టడం ఆ నాటకం మన చరిత్రకు కీర్తి తెచ్చునదిగానే వుండును. సోదరులారా! సోదరీమణులారా! మీకిప్పుడు మరల కలిగిన పరస్పర ప్రేమను - పరస్పర సహాయ బుద్ధిని శాశ్వతంగా నిలుపుకోని కీర్తినార్జించుకోండి. మన గాథ ముందు ముందు నాటకమే అయినా - ఆ నాటకం ప్రదర్శింపబడినా - అప్పటి శ్రోతల్లో - ప్రేక్షకుల్లో - మన చరిత్ర ఆలుమగలయందు యెడతెగని అనురాగం కల్పించుటకు గుణపాఠం అయ్యే అట్లు దీవించండి.

ఓం శాంతిః శాంతిః శాంతిః

(యవనిక దింపవలెను).

# మగ సంసారం అనుబంధం

## 5 దృశ్యము

ప్రదేశము - విఠల్ గృహము

ప్రవేశము - విఠల్ పడకలో కూర్చుండి.

విఠల్ - పట్టుదల నెగ్గడానికి యేదో నిర్ణయం తేలకుండా నిద్రరాదని తెలిసిపోయింది. పన్నెండు కావస్తున్నది. మోహన్ వాలకం యీ పక్షమా ఆ పక్షమా తేలలేదు - తెల్లవారితే సమ్మె - అనుభవం కలవాడని సంఘంలోకి తీసికోక తప్పింది కాదు.

సుధాకర్ - (ప్రవేశించి) యేమిరా విఠల్! బైటి తలుపు తెరిచే వుంచావు? రాత్రికాలేదనా?

విఠల్ - మా రాణీగారు తిరువీధులకి వేంచేశారు.

సుధాకర్ - ఐతే మాత్రం మూసి వుంచకూడదా? ఈనాడు రేపు చోరుదొంగల హడావిడి వినడం లేదా.

విఠల్ - వినకేం గాని, తలుపు బంధించి వుంటే రాణీగారి ప్రవేశానికి ఆటంకం కాదు.

సుధాకర్ - వస్తే పిలువదా?

విఠల్ - ఏమో -

సుధాకర్ - అందుకే తలుపు తెరచుకొని జాగరణ చేస్తున్నావా?

విఠల్ - (పెదవి విరచి) ఎబ్బే! కన్ను పొడుచుకున్నా నిద్రరావడం లేదురా.

సుధాకర్ - నీకదే గతి పట్టిందా? మా యింటివారు నాటకానికి వెళ్లారు. నాకెంతమాత్రం నిద్రపట్టలేదు. పడుకలో కొంతసేపు పొర్లు దండాలు పెట్టి యిటయినా చక్కపోదామని వచ్చాను.

విఠల్ - మనస్సు డైలెమ్మాలో పడినప్పుడు నిద్ర రాదు నిజమే. (స్మృతి నభినయించి) అయితే మా రాణీగారు గూడా నాటకానికే వెంచేశారేమో - చెప్పడమా - యేడ్వడమా?

సుధాకర్ - మనం కూడా నాటకానికి వెళ్దామా - యెలాగా నిద్రరాదు. యీ జాగరణ అక్కడే చేతాము. నటకులు మంచివారంటున్నారు.

విఠల్ - (నిరాశతో) ఇంత అస్థిమిత మనస్సుతో అనుభవించిన ఆనందం యేముంటుంది.

సుధాకర్ - యేదో -

విఠల్ - మన యిద్దరికేనా తాంబూలం దొరికింది?

సుధాకర్ - వార్ని వార్ని - పిలుచుకొనే వెళదామేమి?

విఠల్ - వెళదామంటావా? (విచారించుచుండును)

సుధాకర్ - విచారమంతా యిపుడే కర్చుపెట్టకు - ముందున్నది ముసుర్ల పండుగ - రేపణ్ణుంచి - లేచి - తెములుకో - బైటి తలుపునకు తాళమ్ వెయ్యి -

విఠల్ - (ఆలోచించి) మరి - తాళం వేసి - మనం -(అర్థోక్తియందు)

సుధాకర్ - మీ రాణీగారు నాటకానికి వెళ్లారు శతవిధాల. ఆమెగారు తిరిగి వచ్చుటకు ముందే మనం వత్తాం.

(విఠల్ లేచి బైటి తలుపు తాళము వేయుచుండగా తెరదింపవలెను).

# అంతర్నాటిక

## 1 రంగము

ప్రదేశము - అమరావతి (స్వర్గము) దేవేంద్రుని కొలువు కూటము వెలుపల.

ప్రవేశము - నారదుడు తంబుర మీటుచు పాడుచు.

నారదుడు - (చేతిలోని పూవును జూచు) దేవనాధునిచే బహూకరింపబడిన యీ పారిజాత పుష్ప మునకే ఉపయోగం కల్పించాలి-

సునంద - (ప్రవేశించి) నేను నమ్మిన శిష్యుణ్ని పూర్వజన్మ వాసనవలె మిమ్ము అంటుతూవుంటుండగా మీకు విచారం యెందుకండి.

నారదుడు - సునందా! అంతలో మాయమైపోతివి- ఎక్కడికిరా వెళ్లావు?

సునంద - ఏమోనండి గురువుగారు- తప్పు మన్నించండి. అక్కడ భోగస్త్రీలు ఝుమ్మున ఆడుతుంటె చూస్తూ నిలిచిపోయానండి. మరి యిప్పుడు యెక్కడికి వెళదాం. (అపవారించి) యివాళ యిక్కడ వుండిపోదామేమండి.

నార - ఎందుకురా?

సునంద - మోదకాలో- అపూపాలో- పిణ్యాకాలో- దేవేంద్రుడు చేసే విందులో- దేవతల ఆహారం ఇష్టాపూర్తిగా తిని పోదామేమి?

నారదుడు - వెఱ్ఱి కుట్టె- భూలోకమనుకున్నావురా- ఇది స్వర్గం- ఇక్కడ నుండే వారు దేవతలు- వీరికి నిద్రా ఆహారాల్లేవు- (అర్ధోక్తియందు)

సునంద - దేవేంద్రుడుగాని యేదైనా జబ్బున పడివున్నాడా- నిద్రాహారాలెందుకులేవు.

నారదుడు - ఛీమూర్ఖ! దేవతలు క్రతుభుక్కులు. యజ్ఞాల్లో హోమం చేసే హవిర్భాగాలు మాత్రం తింటారు.

సునంద – (ఓకిలించుకొని) నిప్పులో పొగచూరిన పిండిముద్దలా– అయితే వక్కక్షణం నిలువవద్దు– వెళ్దాం పదండి.

నారదుడు – ఎక్కడికిరా పోదాం?

సునంద – త్రికోలక సంచారులైన నారద భగవాన్‌లకి కొరతాగాని మాంచి పిండివంటల్తో భోజనం దొరికే దిక్కు చూడండి– మీ పుణ్యంగాని–

నారదుడు – (విచారించుచుండును)

సునంద – ఎందుకండి అంత ఆలోచన– మంచి భోజనం యెక్కడ దొరుకుతుంది అనా?

నారదుడు – భూలోకంలో విందుభోజనానికేమి కొరత? అదిగాదు– యీ పారిజాతానికి ఉపయోగం ఎట్లని–

సునంద – ఇంతేనా? మీకు కొండెముడి వుందిగా– దానిక్కట్టుకోండి– సంగీతం పాడుతూ తల ఊపుతూ ఉంటే యెగురుతూ వుంటుంది.

నారదుడు – ఏం లాభం–

సునంద – నేనున్నానుగా చూచుకుంటూ ఆనందించడానికి.

నారదుడు – నీ ఆనందం నా కడుపు నింపుతుందట్రా?

సునంద – మీరు కలహభోజనులవడం చాత ప్రపంచకములో మీ కడుపు నింపే వస్తువే మరివొహటి వుండదేమో–

నారదుడు – తత్వం బాగానే కనిపెట్టావు–గాని– ఆ కలహం యెక్కడ కల్పిస్తే బాగని–

సునంద – ఐతే– దివ్యదృష్టిలో చూడండి.

నారదుడు – (ఇంచుక విచారించి) సింహంగాని కొట్టిందంటే యేనుగునే కొడుతుంది– దిగు– చక్కగా ద్వారకకు దిగు– (కనులు మూసి మరలతెరచి) శ్రీకృష్ణుడు రుక్మిణి యింటిలోనున్నాడు– చక్కగా రుక్మిణి యింట్లో వాలు–

(తెర దింపవలెను)

# 2వ రంగము

ప్రదేశము – రుక్మిణి యిల్లు

ప్రవేశము – శ్రీకృష్ణుడు రుక్మిణి కూర్చుండి యుందురు. చేటి విసనకర్రతో విసరుచుండును. ఒక చేటి తాంబూలాల పళ్లెము పట్టుకొని యుండును.

రుక్మిణి – (పళ్లెరము నుండి తాంబూలం గైకొని కృష్ణుని నోటికందిచ్చును.

కృష్ణుడు – (తాంబూలము నమలుచు) సహజంగా భోగ్యమైన తాంబూలము నీ కరస్పర్శ వల్ల మరింత భోగ్యంగా అయినది–

(తెఱలో నాదుని పాట)

కృష్ణుడు – (ఆలకించి) నారద భగవానులు– చక్కగా అంతఃపురానికే వస్తున్నాడు.

రుక్మిణి – (చరితయై) నారద జగడాల చీరి– యేం కొంపముంచుతాడో–

కృష్ణుడు – తగినంత జాగ్రతగా మెదలాలి–

(నారదుడు పాటబాడుచు ప్రవేశించును. శిష్యుడు అంతఃపుర శృంగారమును ఆశ్చర్యముతో చూచుచు వెంట వచ్చుచుండును. రుక్మిణి కృష్ణులు లేచి నిలిచెదరు)

కృష్ణుడు – బ్రహ్మామానస పుత్రుడగు నారదా భగవానునకు నమస్కరించు చున్నాను.

నారదుడు – సుపుత్ర సహస్రవాన్ భవ–

సునంద – (స్వగతం) మా గురువుగారు ముసలితనాన దరువు తప్పినట్లే వుంది. ఇంకా వేలకొద్ది సంతానము కలుగాలని ఆశీర్వచనం చేస్తున్నాడేమిటి? ఇదివరకే కృష్ణుని సంతానానికి చదువు చెప్పే పంతుళ్ల సంఖ్యే

దొరకలేదంటారు.

రుక్మిణి - (నారదునకు నమస్కరించును)

నారదుడు - ఇష్టకామ్య సిద్ధిర్భవతు (చేతనున్న పారిజాత పుష్పమును కృష్ణుని చేతబెట్టి)

తే. గీ. వాడిపోదెన్నినాళ్లైన పరిమళంబు
తరగదమరేశునందనోద్యానసీమ
రవి శతసహస్రకాంతితో బవలు రేలు
వెలుగు పారిజాతము దీని బ్రీతిగొనుము.

కృష్ణుడు - (పూవును గొని నమస్కరించును)

సునంద - (తనలో) మంచి బుద్ధిశాలి మా గురువుగారు. ఇంత మాహాత్మ్యంగల పుష్పాన్ని కోరికోరి కృష్ణునికియ్యడం పట్టుపాలతో వండిన పాయసం తాగవచ్చునని- ద్వారకలో పాలు- పెరుగు పుష్కలంగా-

కృష్ణుడు - (పారిజాతమును రుక్మిణి జడయందుంచును)

రుక్మిణి - (కృష్ణునకు తరువాత నారదునకు నమస్కరించును.)

నారదుడు -

మ. అల నీలాలక! నీవు నీ పతి రహస్య క్రీడవర్తించు వే
ళ లతాంతాయుధు- సంగరంబునకు- నుల్లాసంబుగల్పి
జ్వల దీపాంకురమై- రతి శ్రమ తనూసంజాత- ధారాల- ఘ
ర్మలవంబుల్- తొలగింపగా- సురటియై- రంజిల్లునిచ్చారతిన్.
కృష్ణా! దేవనాధుడీ దేవ పుష్పమును నాకు బహూకరించుట-

దానిని నీకు నేను సమర్పించుట– నీవు లక్ష్మీస్వరూపిణియగు రుక్మిణి కొప్పునందలంకరించుట యుక్తమగు ఉపయోగమైనది. ఇక నాకు సెలవు.

(రుక్మిణి కృష్ణులు నమస్కరింతురు. నారదుడు నిష్క్రమించును)

సునంద – (త్వరగా నడుచుచు) గురువుగారూ– గురువుగారూ– మీ ఆనందంలో మరిచిపోయి వెళ్లుతున్నారేం– మరి భోజనం– (నిష్క్రమించును).

## 3వ రంగము

ప్రదేశము – సత్యభామ యింటిలో అంతౌపురము

ప్రవేశము – సత్యభామ నిలిచియుండును. చేటి ప్రక్కన నిలిచి యుండును)

సత్యభామ – (ఆతురతతో) చేటీ! ఈనాడింకను శ్రీకృష్ణుడు రాలేదు చూచావా?

చేటి – (ముఖము త్రిప్పి) తీవరిస్తే యెలాగ తల్లీ! వస్తాడు– గడియో– గడియో– రావాలి. గునుక పరుగున తిరిగినా పదహారు వేల కడపదమ్మాలు పెట్టి వచ్చేసరికి యీ మాత్రం పొద్దయినా యెక్కదా–

సత్యభామ – (అసులు సులుపడుచు) చేటీ– విశ్లేష దుర్భరం– (పడకపై పడిపోవును)

చేటి – (కూర్చుండబెట్టి) అయ్యో తల్లి! క్షణం ఓర్చుకోకుంటే– (అర్థోక్తియందు)

సత్యభామ – దుర్భరం చేటి– నీవోసారి వెళ్లిస్తే– త్వరగా వస్తాడేమో.

చేటి – (నవ్వి) నీ సవతుల యిండ్లన్ని గాలించి రమ్మంటావా? కృష్ణుడెక్కడున్నా డని పోవాలి?

నారదుడు – (తటాలున లోపల ప్రవేశించి) నీకెందుకా చింత– నే జెపుతాగా–

ఎక్కడుంటాడు- రుక్మిణి యింట తప్ప-

సత్యభామ - (లేచి నమస్కరించును)

నారదుడు - మనోవాంఛా ఫల సిద్ధిరస్తు- జగదేకసుందరియగు సత్యాదేవికి మంగళమా? ముఖకాంతి బదలి వాడిపోయి కనిపిస్తున్నదే-

చేటి - శ్రీకృష్ణుని విశ్లేష- ఈనాడతడింకను రాలేదు. ఎక్కడున్నాడో-

నారదుడు - చెప్పితినా- రుక్మిణీదేవి యింట..

సత్యభామ - (అసూయతో) నారద మహర్షి వాక్యం సత్యమా?

నారదుడు - నే చూసి వస్తేను. బ్రహ్మాదులకి పొందరాని పారిజాత పుష్పంను సంపాదించి రుక్మిణీదేవి కొప్పున శృంగారించి ఆ సౌందర్యమును తన్మయావస్థలో అనుభవిస్తున్నాడు-

సత్యభామ - (ఆశ్చర్య అసూయలతో) ఏమి నారదా! పారిజాతాన్ని రుక్మిణి కలంకరించాడా కృష్ణుడు?

నారదుడు - ఔనమ్మా! నేనబద్ధమాడుతున్నానా? పారిజాత పుష్పధారణకు ఒక్క రుక్మిణి సౌందర్యమే తగినదంటాడుగదా-

సత్యభామ - (కోపముతో అలంకారము ఒక్కొక్కటిగా పెరవి వైచుచు) కృష్ణుడు- పారిజాతము- రుక్మిణికి- అలంకరించాడు- కానిమ్ము- నా సవతి- ఆ రుక్మిణి- ఆ కృష్ణుడు- పారిజాతం- నా ప్రజ్ఞ-

నారదుడు - (భీతి నభినయించుచు) బుద్ధి పెడతలబట్టింది- ఉప్పులేక ముప్పందు మని తెలిసి కూడా- అసత్యానికి జడిసి- నాలుక జారవిడిచింది- తప్పు క్షమించు- తల్లీ! పోయివస్తా. (నిష్క్రమించుచుండగా)

సునంద - (ఎదురుగా వచ్చి) ఏమండోయి- గురువుగారు- యేదో చిట్లు ఫిరంగి ముట్టించి యిక్కడా భోజనం యెత్తగొట్టికొంటిరి- మరి గతి-

నారదుడు - (సునందుని చేయి పట్టిలాగుడు) కడుపు నిండిపోయిందిరా-
(నడచుచుండును)

సునంద - మీకా? అయితే నాడొక్క లాక్కుపోతున్నది- నే రాను భోజనం
చేసేదాక.

(నారదుడు సునందుని లాగుకొని నిష్క్రమించును)

తెఱ దింపవలెను.

## 4వ రంగము

ప్రదేశము - సత్యభామ యింటి ముందర

ప్రవేశము - సునందుడు భూమిపై కూలబడి- నారదుడు సునందుని
చేయిబట్టి లాగుచు.

సునంద - మీతోడు గురువుగారు- ఇక్కడ భోంచెయ్యంది రాలేనండి.

నారదుడు - ఇక్కడ భోజనం యెక్కడరా। మహాగ్రహంతో వున్న సత్యభామగాని
మన జాడ కనిపెట్టెనా- ప్రహరణాలతో నిండిపోతుంది కడుపు. లే
త్వరగా తప్పుకుందాం.

సునంద - (దిగ్గున లేచి యిటునటు చూచి) అయితే ఆమె యేది? అంత కోపిష్టి
మనిషి యింటికి యెందుకు రావాలి.

నారదుడు - ఏదో- పనిగా వచ్చాను- పనికూడా తీరిపోయింది- గాని. ఇక
యిక్కడనుంటిమా- చెప్పితిగా-

సునంద - (ఇటు అటు భీతితో చూచి తొట్రుపాటుతో రెండడుగులు పెద్దగా
వేసి) గురువుగారు- నడువవలెను గదా- యేంగతి?

నారదుడు - పెద్దగా అరవకురా, కొంప మునుగుతుంది. (కక్ష పాల నుండి

అరటిపండు తీసి యిచ్చి) ఇది తిని కొంచెం నగరు బైటిదాక గపగప నడువు. ఎక్కడైనా కడుపునిండా భోజనం పెట్టిస్తాగాని-

సునంద - ఆకలి దహించుకపోతూంటే ఇందపగింజంత అరటికాయ మేయూలకు. (అటుఇటూ చూచి నారదుని వెంట నిష్క్రమించును.

## 5వ రంగము

ప్రదేశము - సత్యభామ అంతఃపురము

ప్రవేశము - కృష్ణుడు, సత్యభామ- నిలిచి యుందురు

సత్యభామ - (కోపముతో రోజుచు) పారిజాతపుష్పాన్ని ధరించే యోగ్యత గల జగదేకసుందరి ఆ రుక్మిణమ్మ యింటికి వెళ్లు- నీకిక్కడ పనేదీ వుండదు.

కృష్ణుడు - (శాంతముగా) దేవి- మరెవరో అందకత్తె వుంటుందంటున్నావు లోకంలో- త్రిలోకాల అందకత్తెలు నీ అందం మీద దిగదుడుపు.

సత్యభామ - నీవే తొత్తువి. నన్ను గాదని పారిజాతం సింగారించావో- ఆ దిష్టిఫిడత లేదు.

కృష్ణుడు - (దీనంగా) దేవి- నేను నీ సౌందర్యానికి అమ్మబడిన సేవకుడను.

సత్యభామ - (ప్రక్కకు మరలి) వట్టి కల్ల- వట్టి బూటకం-

కృష్ణుడు - భూమిని- ఆకాశాన్ని సాక్ష్యంగా బెట్టి సత్యం చెబుతున్నాను. నేను నీ చక్కదనానికి ముగ్ధుణ్ని- నీవు పెట్టిన గిరి మేరలో తిరిగే బద్ధుణ్ని-

సత్యభామ - నీ నటన నిజాన్ని వెల్లడించింది- ఇకపో మాట్లాడక నీ అందాల భార్య రుక్కమ్మ వద్దకి

కృష్ణుడు - కాదో- లక్కమా- అన్నా నమ్మనప్పుడు నేనేమి ప్రమాణం చేసి నమ్మకం కలిగించాలి.

సత్యభామ - పారిజాతం ధరించదగ్గ సౌందర్యం రుక్మిణిదే అన్నావుగా.

కృష్ణుడు - అగ్నితోడు- భూమి తోడు- నేనేమీ అనలేదు.

సత్యభామ - (కృష్ణుని దిక్కు మఱలి) మరి ఆ పుష్పం ఆమెకెందుకిచ్చావు? జడలో స్వయంగా సింగారించావట కదా!

కృష్ణుడు - (నవ్వి) అదా- నిజమే- ఆ వాడిపోయిన పువ్వు నీకు అలంకరించి నీ సౌందర్యానికి లోటు తేవద్దని ఆమెకిచ్చాను. మరీన్ని ఆ పూవు ఆ మెకి చేతికిస్తే వాడిపోయిందిగా తెలుసుకుంటుందేమో అని నేనే కొప్పులో-

సత్యభామ - (జడ చేత బట్టుకొని గిరగిర తిప్పి కొట్టబోయి) ఛీ- పారిజాతం- వాడిపోవటం- అబద్ధాలమారివాడ-

కృష్ణుడు - నీకు నమ్మకం గాకుంటె నావల్ల అపరాధం జరిగిందని మన్నించు.

సత్యభామ - (జడతో కొట్టి) వెళ్లు- వెళ్లు- నీ టక్కులకి ఇక్కడ సాగుబాటు లేదు- పో- వెళ్లిపో-

కృష్ణుడు - దేవి- నేను అపరాధిని. నా అపరాధం మన్నించు- (పాదములపై బడును)

సత్యభామ - నీలాంటి కృతఘ్నుణ్ని- టక్కరిని- అసత్యవాదిని- ఇదిగో- ఇలా- మన్నించుచున్నాను. (ఎడమ కాలితో తన్నును)

(తెఱ దింపవలెను)

## 6వ రంగము

ప్రదేశము - ద్వారకలో ఒక యింటి వీధి అరుగు

ప్రవేశము - నారదుడు- సునందుడు. సునందుడు అరుగుపై వెల్లకిల పరుండి యుండును.

నారదుడు - సునందా- వెళ్లుదామా!

సునంద - (పొట్ట నిమురుకొనుచు) గురువుగారో- కదలలేనండోయ్.

నారదుడు - భోంచేస్తివిగా- యింకేం?

సునంద - ఎక్కడి భోజనమండి- పాయసం త్రాగిత్రాగి పొట్ట వాచిపోయింది. కదలలేకుండా వున్నాను. క్షణం ఆగండి. రేపు పోదామేమి? మాపటికి మళ్లేమైనా తిని.

నారదుడు - నీ నోరువాగ- అపుడలా యేడిస్తివి. ఇప్పుడిలా యేడిస్తివి. నిన్ను వెంట తీసుకురావడమే తప్పు. లెంపలు వాయించుకుంటా-

సునంద - (కష్టముతోలేచి) రేప్పోకూడదా గురువు గారు!

నారదుడు - నీమోర- వచ్చిన పని తీరానుక వుండకూడదురా- తెలిసిందా?

సునంద - ఆ- విన్నానండి-

మ। జలజాతాసన వాసవాది మరపూజా భాజనంబై తన

ర్భుజతాంతాయుధు కన్నతండ్రి శిరమచ్చోవామపాదంబునం

మెలగండ్రోచెలతొంగి-

ఇంత అన్యాయం వుంటుందాండి గురువుగారు. దేవాదిదేవుడైన శ్రీకృష్ణ పరబ్రహ్మ తప్పు క్షమించమని భార్య- సత్యమ్మ కాళ్లమీద పడటమే బాగుందంటే- ఆ కోపిష్టి మనిషి యెడమకాలుతో తన్నడం యింకా బాగుంది- రామ- రామ-

నారదుడు - మరేమనుకున్నావురా శృంగారం-

మ। అట్ల యగు నాధున్ నేరముల్సేయలే

రలుకంజెందిన అట్టి కాంతలుచిత వ్యాపారమున్నేర్తురే-

మరేమనుకున్నావు- మగడు అపరాధం చేస్తే- కోపం వచ్చిన ఆడది యిది మంచి యిది చెడ్డా అని విచారిస్తుందావా-

సునంద - (రెండడుగులు నడచి) ప్రపంచమంతా అంతేనా?

నారదుడు - (తలనూపుచు)కొంచెం పాఠ భేదం-

సునంద - (ఆయాసంగా నడచుచు) వెళదాం పదండి. యిక్కడ వుండకూడదు-గాని- ఇదే అంతటా జరిగే అట్లుంటే- నా ప్రాణం పోయినా పెండ్లి చేసుకోనండి- మీతోడు.

(తెఅదింపవలెను)

# మగసంసారం - అనుబంధం

## 6వ దృశ్యమునకు సంబంధించిన

## పారిజాతం - బుర్రకథ

వినండి వినండి విబుధులార యదువీరుని చరితమును మనసు రంజిలగ
పారిజాతమను మహిమగన్న కథను

వ॥ అప్పుడానారద భగవాన్లు- అహ- దేవేంద్రుని వల్ల ఆ
జ్ఞ బడసినవాడై- అహ- సభ నుండి వెలుపలికి వచ్చి-
అహ- యేమనుకుంటున్నాడంటే- బళాబళీ-

పరమ సమ్మదము వెల్లివారగా పారిజాతమనెడు
వరపుష్పంబు బహూకరించెను స్వర్గ లోకవిభుడు
బహుమానంబుగ బడసిన యట్టి పారిజాత సుమము
నిహలోకమ్మున కేగొని పోయి యెవరికిత్తుదీని
పారిజాతమును ధరింపగాదగు పడతి యెవ్వరిలను
పరమ పతివ్రతయైన యట్టి యాభామ యెవరు పృధివి
దేవతాసతుల బోలిన మహిమల దీప్తి గన్నదెవరు
లక్ష్మీదేవికి సాటిరాదగిన లలన యెవరు గలరు
చక్కదనంబున సాటిలేని యాచాన యెవరు జగతి
అట్టివారలేదీని ధరింపగ నర్హత గలవారు
వినండి వినండి విబుధులార యదువీరుని చరితమును

వ॥ దేవేంద్రుని వల్ల అనుజ్ఞబొంది వెడలినవాడై- అహ ఆ నారద భగవాన్లు మనసులో యేమని విచారిస్తున్నాడంటే- అహ- దేవేంద్రుడు బహుకరించిన యీ పారిజాత పుష్పాన్ని- అహ- యే స్త్రీ రత్నానికి సమర్పింపవలె- అహ- చక్కదనంలో- సద్గుణాల్లో- సాటిలేనట్టి దీన్ని- అహ- అయినట్టి స్త్రీరత్నమేకదా పారిజాతాన్ని అలంకరించుకోవటానికి అర్హత కలది- అహ- అట్టి స్త్రీ రత్నమెవరాయని విచారించుచున్నవాడాయెను. మేలు బళాన బళాబళీ-

యిట్లు కొంతవడి విచారించి ముని యిట్లు నిశ్చయించె కలహాశనుడను ముద్దుపేరొకటి గలిగె నాకు మునుపె కలిగిన పేరును సార్థకంబుగా గావించుకొందూ ద్వారకాపురిని కృష్ణదేవుని పట్టమహిషియైన శ్రీ రుక్మిణియే దీని ధరింపగ జెల్లు పరమసాధ్వి శ్రీ స్వరూపిణి పరమ పతివ్రత స్త్రీ జన రత్నంబు ఆమెకీ కుసుమము సమర్పించెద అమిత భక్తిచేలగ సవతి కయ్యమును కల్పించెదనా శక్తి ప్రయోగించి జగడము గొల్పి కడుపు నింపుకొని సంతసింతుమదిని అని తుది నిశ్చయమాత్మలోపల నందె నారదుండు          వినండి

వ॥ ఆ నారద భగవాన్లు యిట్లా కొంతసేపు విచారించి- అహ- యేమని నిశ్చయించుకున్నాడంటే- అహ- కలహ భోజనుడన్న పేరు నాకు కలిగి వున్నది గదా- అహ- దాన్ని నిలువబెట్టుకోవలసి వుంటుంది కనక- అహ- యీ పారిజాతాన్ని ధరింపగల యోగ్యురాలు- అహ- ద్వారకలో శ్రీకృష్ణుని పట్టమహిషి శ్రీ రుక్మిణి వొక్కతే కలదు- అహ- ఆమెకీ పుష్పాన్ని సమర్పించి- అహ- సవతుల పోరాటం కల్పించి సంతోషిస్తాననుకున్నవాడాయెను-

మేలు బళా బళాబళీ.

ద్వారకలోను- రుక్మిణి యింటను

శ్రీకృష్ణుండును- శ్రీ రుక్మిణియును

పగడసాలనూ– ఆడుచుండగా

పందెంబులనూ– పెట్టుచుండగా

చేటుకయిచ్చెడు– తప్పుర విడేములు

శృంగారంబుగ– నమలుచుండగా

తంబురమీటచు– సిగముడి విడగా

ఆడుచు పాడుచు– అలయుచు డొలయుచు

నారదుడచటికి– నాణెము మీర

ముసిముసి నగవుల– మురిపెముతోడ

హాకృష్ణాయని– వచ్చి చేరినాడూ॥

తందాన– తందానవై– రాజునందనానా– తందాన

వ॥ అలా నిశ్చయానికి వచ్చిన నారద భగవాన్లు– ధీ పరమేశ్వరా అని లేచి– ఆకాశమార్గాన్ని బట్టి– తంబురా మీటుకుంటూ– సిగముడి విడిపోగా– ఆడుచూ– పాడుచూ– ముసిముసి నవ్వుతో– ద్వారకాపురంబులో రుక్మిణీ దేవి యింట– శ్రీకృష్ణుడు– శ్రీ రుక్మిణీదేవి– చెలికత్తెలందిచ్చు విడేముల నారగించుచు– పగడసాల లాడుచు– పందెముల బెట్టుచు– కేళీ విలాసంగా వున్నచోటుకి– వచ్చి చేరినవాడాయెను

మేలుబళా బళాబళి.

నారదురాకను గాంచిన కృష్ణుడు నారి రుక్మిణియును

వారని భక్తిని లేచి సల్పిరి వందన శతములను

అధిక భక్తితో సమర్పించిరి అర్ఘ్యపాద్యములను

ప్రథితప్రీతిని కుశల ప్రశ్నల బరిపిరి మందమునను
నారదుండు పరమాదరమొప్పగ వారిని దీవించి
కోరికలూరగ భద్రాసనమున గూరుచుండెనతడు ॥ వి॥

వ॥ ఆ నారద భగవాన్లు రావడమెరింగి- అహ- శ్రీకృష్ణుడును రుక్మిణి దిగ్గున లేచి నమస్కరించి- అహ- నదార్రైం- బళాబళి- అలా నమస్కరించి- అహ- అర్ఘ్యపాద్యంబులిచ్చి- అహ- కుశల మడిగినవార్రైరీ- బళాబళీ నారద భగవాన్లు- అహ- వారిని దీవించి- అహ- రత్నసింహాసనమున కూర్చున్నవాడాయెను.
బళాబళావోయివెరి తమ్ముడా- బళానోయవొరిదాదానా

నారదుండు చిరునవ్వొప్పగ- బళ
చేతనున్న పారిజాతంబును - బళ
కృష్ణార్పణమని పలుకుచునే- బళ
కృష్ణుని చేతను పెట్టి అంత- బళ
పలికెనిట్లు వినుమో కృష్ణా- బళ
పారిజాతమను పుష్పంబది- బళ
దేవనాయకుని నందనంబు- బళ
దీని పుట్టుకకు పుట్టిల్లది- బళ
బ్రహ్మాదులకు దుర్లభంబు- బళ
ఎండదు వాడదు ఎన్నాళ్లకు- బళ
వాసన బెడదెబ్బంగిన్నైన- బళ
రాత్రులందు మణిదీపమగును- బళ
ఇంటనుండి యిష్టముల గూర్చు- బళ
దీని మహిమయిట్లున్నది- బళ

అనుచునిట్లని వినిపించెను
తందనానలై తందనతాన– తందనానతాన
తందనతాన– తందనతాన– రాజునందనాన

వ। అంత నారద భగవాన్‌లు కృష్ణార్పణమని– అహ– అతని చేతిలో పెట్టినవాడాయెను– బళాబళీ– అలాగ పెట్టి యేమంటున్నాడంటే– అహ– బ్రహ్మ రుద్రాదులకు యీ పువ్వు లభించేది కాదు– అహ– దేవేంద్రుని నందనోద్యానంబున పూసిన పువ్వు– అహ– వాసన కూడా తగ్గిపోదు– అహ– కోటి సూర్యుల కాంతితో రాత్రులందు వెలుగుచుండును– అహ– పూవు విసనకర్ర వలె చెమట బారదోలును– అహ– యీ పుష్పంగాని యింటిలోనుంటె కోరిన కోర్కెలన్ని సిద్ధించుచుండునని చెప్పినవాడాయెను.

మేలు బళాబళాబళి–

సంతోషంబున గైకొని కృష్ణుడు సత్వరమ్ముగాను
శ్రీరుక్మిణి కడకేగి నిగమ తన చేత కుదురుపరచి
నారదుడంతట సంతోషంబున వారి సెలవు బొంది
యెదియో మదిలో విచారించుచు యిల్లు విడిచి పోయె।

వ। అంతట కృష్ణ భగవాన్‌లు సంతోషంతో పారిజాతాన్ని తీసుకొని– అహ– రుక్మిణీదేవి దగ్గరకు పోయి తన చేతితో ఆమె కొప్పున అలంకరించినవాడాయెను. బళాబళీ. ఆనందంతో నారదుడు శ్రీకృష్ణ వల్ల సెలవు తీసుకొని– అహ– మనసులో యేమో విచారించు కొనుచు– అహ– వెడలిపోయినవాడాయెను–

మేలు బళా బళాబళీ.

కృష్ణుని రాకకు తడవగుటను సహియింపలేని సత్య చేటిని పిలిచి పిలుచుకరమ్మని చెప్పుచుండునపుడు– పాటబాడుచు నారదుడచ్చట

ప్రత్యక్షంబయ్యె
వచ్చిన మౌనికి సత్యభామ తావందనంబు జేసి
అతడిచ్చిన నాశీర్వాదమునంది యిట్టలడిగె
యెక్కడి నుండి వచ్చుచుంటిరేమేమి వింతలండి
వినగ వేడుకా మీరు జెప్పగా వీనుల విందుగను
అద్యంతము వినిపింపుడీకనిన అయా వింతలను
అనుట నారదుడు చిరునగవెగయగ నామెరిట్టలనియె
నీదు సవతి శ్రీ రుక్మిణి యింటికి నేను వోయి యుంటి
పడకటింటిలో కృష్ణుడు తాను పగడసాలనచట
ఆడుచుండిరి చేటి యిచ్చు విడియంబుల నమలుచును
అంత కృష్ణుడు ప్రేమమిట్టి పడ అమర పుష్పమైన
పారిజాతమును రుక్మిణి కొప్పున దూరిచినిట్లనియె
సురకాంతలు నీసాటి వత్తురే సుఉచిర రూపమున
పరమ పావనివి పట్టమహిషివి భవ్యమతివి నీవు
ఇందిరా రమణి నీవటంచు జనులెప్పుడు జెప్పెదరు
కందర్పుడు నీకన్న కొడుకు అటుగావుననో దేవి
నీ యందమునకు గొప్పదనమునకు నీకీ పుష్పమ్ము
వేయివిధంబుల తగియున్నది యీ పృధివి నీకు గాక
పారిజాతమును ధరించు యోగ్యులు వేరు సతులు గలరె
అని కృష్ణుడు వచియించుట రుక్మిణి అతి హర్షముతో డ
ప్రణతి నొనర్చెను కృష్ణ పాదములకనుపమభక్తి తగన్
యిది యొకటేనేగన్న విషయమేదియేని యింక లేదు
సదయవగు సెలవిమ్ము నాకు నే సాగిపోదునమ్మ ॥వి।

వ॥ అని నారద భగవాన్లు- అహ- సత్యభామతో సెలవు బుచ్చుకొని- వెడలిపోయినవాడాయెను బళాబళీ-

నారదుండు విష బీజము నాటి
నవ్వుచు యధేచ్ఛ వెడలిపోవగ
సవతికబ్బిన గౌరవంబు తన
కవమానంబౌనగూర్చెనం చెరిగి
కోపము దుఃఖము తాపము విరహము
యేపుమీరి మది కలచివేయగా
చేతుల విసరుచు శిరమాడించుచు
చిడిముడి పాటకు చేటల గగరుచు
అలయుచు సొలయుచు నాభరణంబుల
నూడ్చివైచుచు- నేడ్చుచు చేటల
పతి గొనితెండని పార్థించుచు పగ
దీర్చికొందునని దీరనాతడిటు
వచ్చినంతనని పంతము బట్టుచు
కృష్ణుని రాకడ కెదిరి చూచుచు
సత్యభామ యీ చందంబున నుండ॥

వ॥ తమ్ముడా- అహ- అక్కడ కృష్ణ భగవాన్లు యేమి చేస్తున్నాడంటే- బళాబళీ

ఆత్మగతంబున సత్యభామ స్థితి అంతయు దెలసికొనీ
ఆమె కోపముపసంహరించుట అవసరమని యెంచి
చిరునగవెసగని రుక్మిణికేమియు చెప్పకుండ లేచి
చేరవచ్చెను సత్య యింటికి శ్రీకృష్ణుడు త్వరను ॥వినండి॥

మేలు బళాబళీ
చేరవచ్చిన శ్రీకృష్ణుని గని
చిడిముడితో బొమ ముడి చెలువొంద
కరమున జడగొని గిరగిర త్రిప్పుచు
దండాహతి యగు త్రాచుబాము వలె
రోజుచునోమో క్రూర కర్ముడా
టక్కుమారి కపటంబగు ప్రేమను
చాట వచ్చెదో సత్యభామనీ
టక్కులోబడదు డంబము చాలును
అణువంతేనియు పనిలేదిక్కడ
మమత యెచ్చటనొ మనసచ్చటనే
భ్రాంతి యెచ్చటనొ వాంఛ అచ్చటనే
వెడలు పొమ్ము నీ ప్రియ సతి యింటికి
రుక్కమ్మే నీ చక్కని చుక్కన
రుక్కమ్మే నీ మక్కువ దీర్చును
పారిజాత పుష్పములనామెకే
చరణ పూజలో సమర్పింపుము
దివ్యదృష్టికి దీప్తి పిడతలే
అందకత్తెలై అగపడసాగిరి
అంటు చెమ్మెయె అప్సరసయ్యెను
వెళ్లుమావలికి వెళ్లకుంటివా
జడవ్రేటొక్కటు చరచి గొట్టెదను

పోపొమ్మనుచును ఐలతి సత్య తన
జడతో కృష్ణుని జరచె కోపమున.
మేలు బళాన బళాబళీ
సత్యభామ జడ వ్రేటున కలగక శాంత చిత్తమొప్ప
దీన స్వరంబున శ్రీకృష్ణుడు తన దేవినిట్ల వేడె
నా మనోహరీ నా ప్రియ కాంతా నా ముద్దుల భరణి
ముల్లోకంబుల నీ అందమునకు పోల్చ సాటి గలదే
నీ అందమ్మున కమ్మగా బడిన నీ సేవకుడేను
నీ అందమునకు మోహితుండనై నీకు వశుడనైతి
నిన్ను గాక నింకొక్కరి జూచుట నేరకుంటిగాన
చేసుకొన్న యిల్లాలు గదాయని చేట బుద్ధి వలచి
కనపడి వచ్చుటకై రుక్మిణి యిలు గడప దాటిపోతి
యీ యపరాధము తెచ్చుకొనుటకో యేమో నేనెరుగ
కందిన పుష్పమునాకయి నుండి నకారణమున వాని
ఆమె అందమునకది తగదాయని ఆమె కిచ్చినాడ
అది నేరంబేయయ్యేనేని నా యపరాధంబిపుడు
కరుణతోడమన్నింపవలయు నీ కాళ్లకు మ్రొక్కెదను
అనుచు దీనముగ బ్రార్థించుచు నా యదుపతి కృష్ణుండు
సత్యపదంబుల శిరము సోకగ సాగిలి ప్రణమిల్లె

అధిక రోషమును అవమానంబును
కలచివేయ పెడ దొలగిన బుద్ధిని

యుక్తాయుక్తము లెరుగక త్వరపడి
బ్రహ్మాది సురల్ పరి పూజించెడు
మహానుభావుని దేవదేవుని
పరమ పావనంబైన శిరంబును
సత్యభామ తన యెడమ కాలితో సాగదీసి తన్నె
తందనానత్తై రాజవందనా మేలు బళాన బళాబళి.

## ఒద్దిరాజు సీతారామచంద్రరావు (జననం: 2-4-1887, నిర్యాణం: 28-1-1956)గారి రచనలు

### ముద్రితములు

| | |
|---|---|
| మోహినీ విలాసము | (నాటకము) |
| రుద్రమదేవి | (చారిత్రక నవల) |
| శౌర్యశక్తి | (చారిత్రక నవల) |
| వరాహముద్ర | (చారిత్రక నవల) |
| బ్రాహ్మణ సాహసము | (చారిత్రక నవల) |
| స్త్రీ సాహసము | (నవల) |
| ముక్తలవ | (నవల) |
| ప్రేమ ప్రవాహము | (నాటకము) |
| శశవిషాణము | (ఖండ కావ్యము) |
| చేతి పనులు- 100 యోగములు | |
| ఛాయా కర్షణము | |
| ఛాయాగ్రహణము తంత్రము | |
| బాల విజ్ఞాన మంజూష | (ఆధునిక విజ్ఞానము) |
| అనాథ బాల (2007) | (పద్యకావ్యము) |
| సౌదామినీ పరిణయము | (పద్యకావ్యము) |

### అముద్రితములు

| | |
|---|---|
| ఖడ్గతిక్కన | |
| నిస్స్వార్థ దరిద్రులు | |
| రాకుమారి విద్యాభ్యాసము | (పద్య కావ్యము) |
| లోకేశ్వర శతకము | |
| మృగసభ | |
| మారుమనువు | |

నవనాగరిక భార్య
గురుదక్షిణ
చ్యవన ప్రతిజ్ఞ
మాతృదాస్య విమోచనము
రక్త తర్పణము
పితృబంధనము
ప్రత్యక్ష ప్రమాణము
మైత్రీ పరిణతి
ఎరువు సొమ్ము
జమీందారి తౌరు
మేనరికము
మేనత్త
మగసంసారము
ఆడపెత్తనము
శారీరక విజ్ఞానము
విద్యుద్విజ్ఞానము
వివిధ విషయముల గూర్చి సందర్భానుసారముగా వ్రాసిన పద్యములు
వివిధ శీర్షికలతో వ్రాసిన కథలు
ఏకాంక నాటికలు

## సంస్కృత రచనలు

కృష్ణస్తవః
శ్రీస్తవః
శుక పక్షీయమ్
ఉత్సవానంద భాణమ్

వైభవ స్తవః
విభక్త్యర్థమ్
ధాతు నిఘంటుః

## శాస్త్ర గ్రంథములు

పాణినీయాష్టాధ్యాయి - వ్యాకరణ సూత్రములకు తెలుగు తాత్పర్యము
భట్టికావ్యానువాదము
సిద్ధాన్త కౌముది అనువాదము

## భాషాంతరీకరణములు

| | |
|---|---|
| నౌకాభంగము | (రవీంద్రుని రెక్ అనువాదము) |
| ఆంగ్ల వ్యాకరణము | (మాన్యువల్ ఆఫ్ ఇంగ్లీష్ గ్రామర్...... అనువాదము) |

## ఆంగ్ల రచనలు

The Flower
The Blessing
Dedication of the Vidyudvijnanam
My shouts will be so
The pride of the wealth
The Character of the Villain
The Longing
The obligation
I am only the mean

## ఒద్దిరాజు రాఘవ రంగారావు (జననం: 4-4-1894, నిర్యాణం: 17-5-1973) గారి రచనలు

### ముద్రితములు

వీరావేశము (చారిత్రక నవల)
పంచకూళ కషాయము (ప్రహసనము)
విషములు తచ్చికిత్సలు
సప్తపది
ఉత్తర గురు పరంపర
ముదలాయిరం (అనువాదములు)
వణ్ణమాడజ్జళ్ (అనువాదములు)
సుశీల మైనావతి (అనువాదములు)

### సంస్కృత రచనలు

ఆర్తి ప్రబంధమ్
సప్తగాథ వ్యాఖ్య

కాంచీపురం రామానుజ గ్రంథమాల ప్రచురణలు

### అముద్రితములు

అష్టాధ్యాయి (ఆంధ్ర వ్యాఖ్యానము సాధన సహితము)
తపతీ సంవరణోపాఖ్యానము
మత్కుణోపాఖ్యానము

### ఒద్దిరాజు సోదరులు కలిసి వ్రాసినవి

ఉపదేశ రత్నమాల
తిరుప్పల్లాండు
భక్తిసార చరిత్ర (నాటకము)
సంస్కృత వ్యాకరణము



సీతా రామచంద్రరావు , రాఘవ రంగారావు

ఒద్దిరాజు సోదరుల నాటకాల్లో విశిష్టమైనది 'మగసంసారం'. స్త్రీ పురుషులు ఇద్దరికీ సమానమైన హక్కులు, స్వాతంత్ర్యం ఉండాలని వారు ఆకాంక్షించారు. ఒకరు బానిస, మరొకరు యజమాని అనే అభిప్రాయాన్ని వారు తిరస్కరించారు. ఆడవాళ్ళని అవసరాలు తీర్చే యంత్రాలుగా, బొమ్మలుగా చూడటాన్ని ఒద్దిరాజు సోదరులు వ్యతిరేకించారు. స్త్రీల స్వాతంత్ర్యానికి, ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిచ్చారు. కుటుంబ జీవితంలో ఇద్దరికీ సమాన భాగస్వామ్యం ఉండాలని ఆశించారు. ఈ అభిప్రాయాల వ్యక్తీకరణ మగసంసారం నాటకంలో ప్రతిఫలించింది. ఆడవాళ్ళకి స్వాతంత్ర్యం ఉండాలని ఈ నాటకంలో నొక్కి చెప్పారు. ప్రతి సన్నివేశంలోను సంభాషణలు ఎంతో అర్థవంతంగా, ఆలోచింపచేసేవిధంగా ఉన్నాయి. నాటకానికి తగిన సౌందర్యాత్మక విలువలు మగసంసారంలో దాగున్నాయి.

PALAPITTA
BOOKS